



కొనసాగుతున్న వరద

- క్రమంగా పెరుగుతున్న ప్రాజెక్టుల నీటి మట్టం

ప్రజాశక్తి- శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం జలాశయానికి ఎగువ పరివాహక ప్రాంతాల నుండి వరద నీటి ప్రవాహం కొనసాగుతూ ఉండడంతో క్రమంగా జలాశయ నీటిమట్టం పెరుగుతోంది. శనివారం సాయంత్రం 6 గంటల సమయానికి జూరాల నుండి గేట్ల ద్వారా 1,19,070 క్యూసెక్కులు, ఉత్పత్తి ద్వారా 29,805 క్యూసెక్కులతో కలిపి 1, 48,875 క్యూస్సెక్కులు, సుంకేసుల ద్వారా 2181 క్యూసెక్కుల నీటితో కలిపి మొత్తం 1,51,056 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండడంతో జలాశ నీటిమట్టం క్రమంగా పెరుగుతూ 8 3 7.90 అడుగులకు చేరింది. నీటి నిలువ సామర్థ్యం 58.8171 టీఎంసీలుగా నమోదయింది. ప్రస్తుతానికి రెండు జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తిని కొనసాగించడం లేదు.

హోళగుంద : తుంగభద్ర జలాశయానికి ఎగువ కర్ణాటక నుంచి 90,793 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతున్నాయి. జలాశయ ప్రస్తుత నీటి మట్టం 1621.80 అడుగులుగా, ప్రస్తుత నీటి నిల్వ 66.521 టిఎంసిలుగా ఉంది.

2 నుంచి మహా పాదయాత్ర

- 7న మహాధర్నా - సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కర్నూలు జిల్లా సమగ్రాభివృద్ధి, సాగునీరు తాగునీరు ప్రాజెక్టుల నిర్మాణం, యువత ఉపాధి కల్పించాలని కోరుతూ జూలై 26న తలపెట్టి తుఫాను కారణంగా వాయిదా పడిన సిపిఎం మహా పాదయాత్ర తిరిగి ఆగస్టు 2న ఆదోని నుండి ప్రారంభం అవుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ తెలిపారు. శనివారం సుందరయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 2న ఉదయం 9 గంటలకు ఆదోని పట్టణంలోని పాత బస్టాండ్‌లో బహిరంగ సభ జరిపి పాదయాత్ర ప్రారంభమవుతుందని, ఈ పాదయాత్రను ప్రారంభించడానికి సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ హాజరవుతున్నారని తెలిపారు. అలాగే ఆగస్టు 7న మహా మహా ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా నుండి రాజకీయంగా అత్యున్నత పదవులు ప్రధాన మంత్రి, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో పదవులు అలంకరించినప్పటికీ పాలకుల స్వార్థ బుద్ధితో కర్నూలు జిల్లా వెనుకబాటుకు గురైందని, రాష్ట్ర విభజన, జిల్లా విభజన అనంతరం ఎలాంటి ఆదాయ వనరులులేక సాగునీరు, తాగునీరు, పారిశ్రామికంగా, విద్యా, వైద్య, పరంగా వెనకబడిపోయిందని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేయలని, పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని, వలసలు ఆపాలని, జిల్లా సమగ్ర అభివృద్ధికి రూ.పదివేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణం కోసం రూ.8 వేల కోట్లు కేటాయించి వేదవతి రిజర్వాయర్ నిర్మాణం, గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం, ఆర్డీఎస్ కుడి కాలువ పనులు పూర్తిచేయాలని హంద్రీనీవా ద్వారా 106 చెరువులకు నీళ్ల నింపాలని తద్వారా వేల ఎకరాలకు సాగునీరు అందించి వలసలు ఆపే విధంగా కృషి చేయాలన్నారు. యువతకు ఉపాధి కల్పించే దిశగా ఓర్వకల్ ఇండస్ట్రియల్ హబ్, రైల్వే వ్యాగన్ వర్క్ షాపు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. మూడు రాష్ట్రాలకు తలమానికగా ఉన్న కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిని నిమ్స్ తరహాలో అబివృద్ధి చేయాలని అందుకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పేరుకే యూనివర్సిటీలు ఉన్నాయని, వాటిలో ఫ్యాకల్టీ, కోర్సులు లేకపోవడంతో పై చదువులు చదవాలననే విద్యార్థులకు నిరాశ మిగులుతోందన్నారు. విద్యారంగా అభివద్ధి కోసం యూనివర్సిటీలకు నిధులు, కోర్సులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతులు పండించిన పంటల నిల్వ కొరకు శీతల గిడ్డంగులు ఏర్పాటు చేసి, గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, ప్రజలు వలసలు పోకుండా వ్యవసాయ కూలీలకు రెండు వందల రోజులు పని దినాలు కల్పించాలని రోజుకు 600 దినసరి కూలీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ, కెవి.నారాయణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గౌస్‌దేశాయ్

మణిపూర్ ఘటనపై ఆందోళనలు...

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

మణిపూర్‌లో మారణకాండ కొనసాగుతోంది. అక్కడి రాష్ట్ర ప్రభుత్వమైన బిజెపి ఘటనకు అగ్గిరాజేయడం, మారణకాండను ఆపడానికి కేంద్రం చర్యలు చేపట్టకపోవడంతో మణిపూర్‌లో వందలాది మంది బలవుతున్నారు. వేలాది మంది నిరాశ్రయులుగా మారుతున్నారు. ఈ ఘటనపై జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు కొనసాగాయి. జిల్లా వ్యాప్తంగా ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీలు, పలు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కొన్ని ప్రాంతాల్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాలు కూడా నిర్వహించారు. పలు ప్రాంతాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. మణిపూర్ ప్రజలకు, దేశంలోని మహిళలకు ప్రధానమంత్రి క్షమాపణలు చెప్పాలని, లా అండ్ ఆర్డర్‌ను కంట్రోల్ చేయడంలో విఫలమైన వారి డబల్ ఇంజన్ ప్రభుత్వంకు బాధ్యత వహిస్తూ ప్రధాన మంత్రి, కేంద్ర హెూంమంత్రి, మణిపూర్ సిఎంలు వెంటనే రాజీనామా చేయాలని వక్తలు డిమాండ్ చేశారు. మణిపూర్‌లో క్రైస్తవులపై, మహిళలపై జరుగుతున్న అమానవీయ చర్యలను ముక్తకంఠంతో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మూడు నెలల నుండి మణిపూర్‌లో 249 చర్చిలు, 17 దేవాలయాలు, పలు విద్యాసంస్థలు, వేల ఇల్లు, జాతుల వైరుధ్యం వల్ల నేలమట్టం అయ్యాయని, 120 మంది పౌరులు మరణించినా, అన్ని ప్రభుత్వ వ్యవస్థలు అచేతనమై ఆఖరికి సుప్రీం కోర్టు, 'మీరు చర్యలు తీసుకుంటారా లేక మమ్మల్ని చర్యలు తీసుకోమంటారా?' అని కోప్పడే వరకు ప్రధానమంత్రి మౌనం వీడలేదన్నారు. ప్రపంచం లోని అన్ని ప్రధాన వార్తాపత్రికల్లో మణిపూర్ అఘాయిత్యాల గురించి మొదటి పేజీలో వచ్చే వరకు ప్రధాని, కేంద్ర హోంమంత్రి, మణిపూర్ సిఎం ఏమీ జరగనట్లు బయట ప్రపంచానికి ఏమీ తెలియకూడదనే ఇందంతా చేస్తున్నారని ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి.

జలాశయాలకు నీరు...

శ్రీశైలం, తుంగభద్ర జలాశయాలకు వరద నీరు వచ్చి చేరుతున్నాయి. శ్రీశైలానికి జూరాల డ్యాం గేట్ల ద్వారా 1,52,010 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 28,825 క్యూసెక్కులు, సుంకేసుల ద్వారా 2,181 క్యూసెక్కులు కలిపి మొత్తంగా 1,83,016 క్యూసెక్కుల నీరు డ్యాంలోకి వచ్చి చేరుతున్నాయి. జలాశయ ప్రస్తుత నీటి మట్టం 836 అడుగులుగా, ప్రస్తుత నీటి నిల్వ 56.2910 టిఎంసిలుగా ఉంది. తుంగభద్ర జలాశయానికి ఎగువ కర్ణాటక నుంచి 90,793 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతున్నాయి. జలాశయ ప్రస్తుత నీటి మట్టం 1621.80 అడుగులుగా, ప్రస్తుత నీటి నిల్వ 66.521 టిఎంసిలుగా ఉంది.

అవీ..ఇవీ..అన్నీ...

ఐద్వా ఆధ్వర్యంలో సిక్యాంపు లలిత కళా సమితి మినీహాల్లో మహిళలు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలపై చర్చా వేదిక నిర్వహించారు. మహిళలపై హింస సమస్యల పరిష్కారానికి ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించే మహిళా పోరు యాత్రలో అందరు కలిసి రావాలని ఆయా సంఘాల నాయకులు, మేధావులు కోరారు. గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులను కేటాయించాలని కలెక్టరేట్ ఎదుట ఎపి పంచాయతీ రాజ్ ఛాంబర్ అసోసియేషన్ , జిల్లా గ్రామపంచాయతీ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు అందించాలని ఆలూరు పాత బస్టాండ్ ఆవరణలో 8 గంటల దీక్ష చేపట్టారు. ఇటీవల మృతి చెందిన కేరళ మాజీ సిఎం ఊమెన్ చాందీని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో నివాళులు అర్పించారు. చంద్రశేఖర్ ఆజాద్ సందర్భంగా పలు ప్రాంతాల్లో నివాళి కార్యక్రమాలు నిర్వహించారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎఐఎస్‌ఎఫ్, ఎఐఎస్ఎ, టిఎన్ఎస్ఎఫ్, ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘాలు విద్యా సంస్థల బంద్ చేపట్టాయి.





ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

ఎగ్జిబిషన్‌తో ప్రజలకు వినోదం

- కర్నూలు ముంగిట్లోకి ప్రపంచ ఏడు వింతలు
- నగరంలో ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఎగ్జిబిషన్‌ల ద్వారా నగర ప్రజలకు వినోదంతో పాటు ఆహ్లాదం చేకూరితోందని ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ అన్నారు. శనివారం ఆయన నగరంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈసారి ప్రత్యేకంగా ప్రపంచంలోని ఏడు వింతలను ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ పనుల్లో ప్రజలు బిజీగా ఉంటారని సాయంత్రం వేళల్లో కుటుంబంతో పాటు కొంతసేద తీరెందుకు ఎగ్జిబిషన్లు ఉపయోగపడతాయని అన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా ఇక్కడ అన్ని వర్గాల ప్రజలు ఇక్కడకు వచ్చి సంతోషంలో మునిగి తేలుతారని అన్నారు. చిన్న పిల్లలకు ఎన్నో రకాల అందమైన అట పరికరాలు, జాయింట్ వీలు వంటివి ఏర్పాటు చేశారని తెలిపారు. అంతే కాకుండా రకరకాల ఇంటికి పనికి వచ్చే వస్తువులు కూడా ఇక్కడ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ప్రపంచంలో ఉన్న ఏడు వింత అద్భుతాలను అక్కడ ఏర్పాటు చేశారన్నారు. తెలియని వారికి కూడా ఈ ఏడు వింతల గురించి తెలుసుకుంటారని అన్నారు. నెలరోజుల పాటు ప్రజలకు నిర్వాహకులు అందుబాటులో ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులు శ్రీనివాసులు, ముజీబ్ స్థానిక కార్పొరేటర్లు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

స్కిప్పింగ్‌తో శారీరక దారుఢ్యం

- రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - కర్నూలు స్పోర్ట్స్

రోజూ స్కిప్పింగ్ సాధన చేయడం వల్ల శారీరక దారుఢ్యం పెంపొందుతుందని చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రమేష్ తెలిపారు. శనివారం కర్నూలు మండలం గార్గేయపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రమేష్, గౌరవాతిథులుగా వైఎస్ఆర్ స్టూడెంట్ యూనియన్ అధ్యక్షులు రెడ్డిపోగు ప్రశాంత్, సర్పంచి ఏసోపు, ఎంపిటిసి సురేష్, కర్నూలు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ముఖ్య కార్యదర్శి వెంకటేశ్వర్లు, రోప్ స్కిప్పింగ్ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్, వైస్ ప్రెసిడెంట్ జి.మురళీ, పీతాంబర్ రెడ్డి, సత్యకుమార్ హాజరయ్యారు. ఈ పోటీల్లో రాష్ట్రంలోని 12 జిల్లాల నుంచి దాదాపు 350 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ రమేష్ మాట్లాడారు. చాలా దూర ప్రాంతాల నుంచి క్రీడాకారులు రావడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. రోజూ స్కిప్పింగ్ సాధన చేయడం వల్ల క్రీడాకారుల్లో శరీర దారుఢ్యం, రక్త ప్రసరణ బాగా జరిగి చురుకుగా ఉంటారని తెలిపారు. అనంతరం రెడ్డిపోగు ప్రశాంత్ మాట్లాడారు. తాను చదువుకున్న పాఠశాలలో రాష్ట్రస్థాయి స్కిప్పింగ్ పోటీలు జరగడం తమ గురువు, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు కృషి చాలా ఉందని తెలిపారు. తాను కూడా హాకీ క్రీడాకారుడునని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి క్రీడలకు మంచి ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. క్రీడలకు తనవంతు సహాయం ఎల్లప్పుడూ అందిస్తామన్నారు. సర్పంచి ఏసోపు మాట్లాడుతూ... క్రీడాకారులు స్కిప్పింగ్ ఆడటం వల్ల సర్టిఫికెట్లు ఉపయోగపడతాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ హాజరైన అతిథులకు సన్మానం చేసి, మెమొంటోలను అందజేశారు.



మాట్లాడుతున్న నాయకులు

5న ఐలు జిల్లా 4వ మహాసభలు

ప్రజాశక్తి-కర్నూలు లీగల్

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ కర్నూలుజిల్లా 4వ మహాసభలు కర్నూలు పట్టణంలో జరుగుతున్నట్లు కర్నూలు ఐలు జిల్లా కమిటీలో ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీర్మానించినట్లు ఐలు కేంద్ర కమిటీ సభ్యులు , జిల్లా అధ్యక్షులు కెంగార కుమార్ ఒక ప్రకటన తెలిపారు. ఈ సమావేశానికి కర్నూలు సిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవికుమార్, సింగరాజు లక్ష్మన్న, ఐలు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.తిరుపతయ్య, కాశీ విశ్వనాథ్, ఐలు జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, ఎం.ప్రసాద్, చరణ్ పాల్గొన్నారు. ఈ మహాసభకు జిల్లాలోని సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులంతా సహకరించాలని కర్నూలు ఐలు కమిటీ విజ్ఞప్తి చేసింది.

ఓర్వకల్లు ఎస్ఐని కలిసిన సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకష్ణ, మండల కార్యదర్శి బి.నాగన్న, మండల నాయకులు జి.శ్రీధర్ చంద్రబాబు నాయుడు, మధుసూదన్, సుధాకర్ లు ఓర్వకల్లు ఎస్ఐగా వచ్చిన రాజారెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా పోలీస్ స్టేషన్‌లో బొఖే ఇచ్చి అభినందనలు తెలిపారు. సిపిఎం నాయకులు మాట్లాడుతూ మండలంలో వివిధ రకాల అనేక సమస్యలు ఉన్నాయని ఆయన దృష్టికి తెచ్చారు. అదేవిధంగా సామాన్య ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎస్ఐ రాజారెడ్డి స్పందిస్తూ మండలంలో ప్రజానీకం పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పైన దృష్టి సారించి నిష్పక్షపాతంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. ఎస్ఐని కలిసిన వారిలో పార్టీ సభ్యులు మాసుంబాష, బషీర్, రోశన్న, చిన్న మద్దయ్య ఉన్నారు.

స్వచ్ఛభారత్ కార్మికులకు వేతనాలివ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి-తుగ్గలి

గ్రామపంచాయతీలో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలలో స్వచ్ఛభారత్ కింద పని చేస్తున్న కార్మికులకు ఇంతవరకు వేతనాల ఇవ్వకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. అటు ప్రభుత్వం, ఇటు గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వకపోవడం విచారకరమన్నారు. గ్రామాల్లో చెత్త చెదారాన్ని తీసివేసే కార్మికులకు వేతనాలు ఇవ్వకుంటే ఎలా పని చేస్తారని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పెండింగులో ఉన్న వేతనాలన్ని తక్షణమే కార్మికుల అకౌంట్‌లో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి గ్రామాలలో స్వచ్ఛభారత్ కార్మికులకు తక్షణమే వేతనాలను ఇవ్వాలని కోరారు.

ముడుమాలలో ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ప్రజాశక్తి-సి బెళగల్

సి బెళగల్ మండలంలోని నది తీరం వెంట ఎస్ఐ పీరయ్య, సిబ్బంది అక్రమ ఇసుక రవాణాపై దాడులు చేపట్టారు. శనివారం ముడుమాల వద్ద కొండాపురం నుండి వస్తున్న వైసిపి కార్యకర్త ఇసుక ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. పోలీస్ స్టేషన్ కు తరలించి కేసునమోదు చేసినట్లు ఎస్ఐ పీరయ్య పేర్కొన్నారు.

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలో ఉన్న హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి ఇఎస్ఐ పిఎఫ్ ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని హమాలీ కార్మికుల ఫెడరేషన్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కల్లూరు ఎస్టేట్ హమాలి అడ్డాలో కార్మికులతో కలిసి సంతకాలు సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్ సాయి బాబా కె.సుధాకరప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో హమాలీ కార్మికులు దాదాపు లక్షల సంఖ్యలో ఉన్నారని వారి సంక్షేమం కోసం ఏ ప్రభుత్వం వచ్చినా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఎండనక వాననక చలి అనక ఎనిమిది గంటల నుండి 12 గంటలు పని చేస్తూ 50 కేజీల నుండి 100 కేజీల వరకు బరువులు మోస్తూ భుజాన గాయాల పాలైన తమ కుటుంబ అవసరాల కోసం జీవనం చేస్తున్న హమాలీ బతుకులు అత్యంత దుర్భరంగా ఉన్నాయన్నారు. వారిని పట్టించుకునే నాధుడే కరువయ్యారని తెలిపారు. హమాలీలకు పని భద్రత కూడా లేదని తెలిపారు. కేరళ పశ్చిమ బెంగాల్ త్రిపుర రాష్ట్రాలలో హమాలి కార్మికులకు సంక్షేమ పథకాలు చట్టాలు అమలు చేస్తున్నారని, మన ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోవడంలేదని తెలిపారు. హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయడం కోసం ఆగస్టు2న విజయవాడలో సదస్సు జరుగుతుందని తర్వాత ఎమ్మెల్యేలకు ఎంపీలకు వినతి పత్రాలు ఇవ్వాలన్నారు.

ఆగస్టు 15న గాంధీ విగ్రహానికి వినతి పత్రాలు ఇవ్వాలని 17న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టాలని హమాలి కార్మికుల ఫెడరేషన్ నిర్ణయించిందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో హమాలీలు పెద్ద ఎత్తున పాల్గొని వెల్ఫేర్ బోర్డు సాధన కోసం కృషి చేయాలని కార్మికులను కోరారు. కార్యక్రమంలో గోవిందు, చింతకాయలరవి, మధు, కె.రమేష్, రామాంజనేయులు, గోవిందు, శేఖర్, మధు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై వైసిపి, టిడిపి, జనసేన స్పందించాలి

31న కర్నూలు పౌర సమాజం తరపున మహాధర్నా
చర్చా వేదికలో ఐక్య సంఘాల పిలుపు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న మత ఉన్మాద రాక్షస దాడులపై రాష్ట్రంలోని పాలకపక్షంతో పాటు, ప్రతిపక్షాలు తెలుగుదేశం, జనసేన పార్టీలు తమ వైఖరిని వెంటనే స్పష్టం చేయాలని, లేనిచో మీకు వ్యతిరేకంగా రాష్ట్రంలోని పౌర సమాజం తిరగబడుతుందని ఐక్య సంఘాల నేతలు హెచ్చరించారు. కర్నూలు జిల్లా పౌర సమాజం తరపున సంఘాలు, సంస్థలకు అతీతంగా ఈనెల 31న మణిపూర్ ఘటనకు నిరసనగా జిల్లా పరిషత్ నుండి కలెక్టరేట్ వరకు మహాప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. ప్రదర్శనలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. శనివారం కర్నూలు నగరంలోని పెద్ద మార్కెట్ వద్దఉర్దూగర్ ఫంక్షన్ హాల్‌లో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. ఆనంద్ బాబు, ఆవాజ్ నగర అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్ అధ్యక్షతన మణిపూర్ పరిణామాలపై చర్చా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కర్నూలు జిల్లా ప్రముఖ ఆర్థికవేత్త ప్రొఫెసర్ మన్సూర్ రహ్మాన్, లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు కైలాస్ నాయక్, ఎస్సీ ఎస్టీ లాయర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది వై. జయరాజు, ఎఐఎంఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తేజువతి, ప్రముఖ సామాజికవేత్త కొమ్ముపాలెం శ్రీనివాస్, సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్, ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఏ.సుభాన్ మాట్లాడారు. మణిపూర్‌లో జరుగుతున్న మారణహోమం ఓ పథకం ప్రకారం జరుగుతోందన్నారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థినేతలను ఉగ్రవాదులు అని ప్రకటించిన అనంతరం సైన్యం 40 మందిని కాల్చివేసిందన్నారు. 16 జిల్లాల్లో 18 తెగలుగా విభజింపబడి బతుకుతున్న ప్రజల మధ్య ఆర్థిక నేరగాళ్లు మతచిచ్చును రాజేసి మణిపూర్ రాష్ట్రాన్ని మారణహోమంగా మార్చారన్నారు. పోలీస్ స్టేషన్ల నుండి 3,700 తుపాకులను స్వాధీనం చేసుకుని మానవ మృగాలు విచ్చలవిడిగా దాడులు చేస్తూ, అమాయకులైన ఆడవాళ్లను వివస్త్రలను చేసి ఊరేగించి, సామూహిక అత్యాచారాలు చేసి చంపుతున్నా, కేంద్ర ప్రభుత్వం మీడియాను ఆపి సమస్యను కనిపించకుండా చేసింది తప్పా, మారణ హోమానికి కారణమైన ప్రభుత్వాన్ని ఎందుకు భర్తరఫ్ చేయలేదని ప్రశ్నించారు. జమాతే ఇస్లాం హింద్ నాయకులు మునీర్ అహ్మద్, సమాచార హక్కు ఐక్యవేదిక నాయకులు ఎన్‌కె. జయన్న, హిందీ పండిట్ కళాశాల ప్రిన్సిపల్ నిస్సార్ అహ్మద్, ఆల్ మేవా జాతీయ నాయకులు డాక్టర్ షంసుద్దీన్, రిటైర్డ్ ఎమ్మార్వో రోషన్ అలీ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కిరణ్ మాదిగ, ఎఐడిఎస్ఒ రాష్ట్ర అధ్యక్షులు హరీష్ కుమార్ రెడ్డి, మాల ఐక్యవేదిక జాతీయ కార్యదర్శి సోగరాజు మునయ్య, టిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చంద్రప్ప, ఐద్వా, సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. అరుణమ్మ, పిఎస్.రాధాకృష్ణ, అహేలే అదీస్ నాయకులు మౌలానా హిదయతుల్లా, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు అవేజ్ అహ్మద్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జయరాజు, ప్రముఖ న్యాయవాది చాంద్ బాషా, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వై. నగేష్ మాట్లాడారు. ఆవాజ్ నగర కార్యదర్శి ఎస్ మొహమ్మద్ షరీఫ్, పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ ఈ .పుల్లారెడ్డి, ఐఎయు నాయకులు న్యాయవాది రాజేష్, డివైఎఫ్ఐ నాయకులు శంకర్, ఈ తాంద్రపాడు సర్పంచ్ బాలపీర, కర్నూల్ డెవలప్మెంట్ అసోసియేషన్ నాయకులు ప్రసాద్‌శర్మ, కెవిపిఎస్ మహిళ నాయకురాలు డి.విజయమ్మ, స్కావెంజర్స్ కార్మిక హక్కుల పోరాట సంఘం, కాటికాపరి గుంతలు తీసే బేగరుల సంఘం జిల్లా కార్యదర్శులు ఆంధ్ర గురు స్వామి, ఎన్‌జి.కష్ణ, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు అమర్, నాయకులు అబ్బు, యోగి ఆవాజ్ నాయకులు అబ్దుల్లా, నాసిర్ , పాల్గొన్నారు.



చర్చావేదికలో మాట్లాడుతున్న న్యాయవాది జయరాజు, వేదికపై మన్సూర్‌రహ్మాన్ , ఎండి.ఆనంద్‌బాబు , కైలాస్ నాయక్, తదితరులు

విద్యుద్ఘాతానికి విద్యార్థి మృతి

ప్రజాశక్తి-సి బెళగల్

హైదరాబాద్‌లో బిటెక్ చదువుతున్న విద్యార్థి బోయశేఖర్ (20)సొంత గ్రామమైన సిబెళగల్ మండలం గొల్లలదొడ్డిలో ప్రమాదవషాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. మొహర్రం సందర్భంగా శనివారం గ్రామానికి వచ్చి ఇంట్లో కుటుంబీకులతో, బంధువులతో హాయిగా గడిపాడు. ఇంతలో ఇంటి ముందర బైకును తీసుకెళ్లి అలా సరదాగా వెళ్లాలని తండ్రి రాముడుతో చెప్పి బైక్ స్టార్ట్ చేశాడు. ఇంటి ముందు వేసుకున్న విద్యుత్ దీపాల వైర్ గాలులకు తెగి శేఖర్ మెడపై పడటంతో విద్యుద్ఘాతానికి గురయ్యాడు. అప స్మారకస్థితిలోకి వెళ్లిన అతనిని ఆసుపత్రికి తరలించేలోపు మృతిచెందాడు. గ్రామస్తులు,కుటుంబీకులు విలపించారు.దీంతో కుటుంబంలో విషాదం నెలకొంది.



బోయశేఖర్ (ఫైల్)

ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు మానుకోవాలి : వైసిపి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ ఆఫీస్ ఖాన్ ను విమర్శించే స్థాయి టిడిపి నాయకుడు టిజి భరత్ కు ఏ మాత్రం లేదని కర్నూలు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కె.ప్రభుదాసు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం ఆయన టిజి. భరత్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. నిత్యంప్రజాసేవకు అంకితమై పూర్తిస్థాయి రాజకీయాలు తమ నాయకుడు హాఫీజ్ ఖాన్ చేస్తున్నారన్నారు. వ్యాపారాలను కాపాడుకోవడం కోసం స్వార్థపూరిత రాజకీయాలను చేస్తూ పూటకో పార్టీ మార్చే నైజం టిజి కుటుంబానిదని అన్నారు. ఒకే కుటుంబంలో వేర్వేరు పార్టీ కుంపట్లను పెట్టుకుని ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. కరోనా కష్టకాలంలో కాలు బయట పెట్టని మీరు ప్రజలకు ఏం సేవ చేస్తారని ప్రశ్నించారు. తమ నాయకుని పై అసత్య ఆరోపణలను మానుకోవాలని అన్నారు.

రాజకీయ లబ్ధికోసం టిజి కుటుంబంపై విమర్శలు : టిడిపి

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్ : టిజి వెంకటేష్ కుటుంబంపై కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, నగర మేయర్ బివై రామయ్య చేసిన వ్యాఖ్యలపై కర్నూలు టిడిపి నేతలు ఘాటుగా స్పందించారు. మౌర్య ఇన్‌లోని టిజి భరత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జహంగీర్‌బాషా, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి రవి, కర్నూలు పార్లమెంటు మహిళా విభాగం అధ్యక్షురాలు ముంతాజ్, నగర మైనారిటీ విభాగం అధ్యక్షులు హమీద్, మహిళా విభాగం నగర అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, కర్నూలు అసెంబ్లీ మహిళా విభాగం అధ్యక్షురాలు మారుతి శర్మలు మాట్లాడుతూ హాఫీజ్ ఖాన్ రాజకీయ లబ్ధికోసం టిజి ఫ్యామిలీపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. టిజి కుటుంబం దశాబ్దాలుగా వ్యాపార రంగంలో ఉండి ప్రజాసేవ చేస్తుందన్నారు. నీతి నిజాయితీగా ఉంటూ రాజకీయాల్లో రాష్ట్రంలోనే మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. టిజి కుటుంబం కర్నూలులో ఉండటం వల్ల ప్రత్యక్ష్యంగా వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. టిజి కుటుంబంపై ప్రేమాభిమానాలు ఉన్నప్పటికీ వాటిని పక్కన పెట్టి కర్నూలులో ఉన్న ముస్లింలు హాఫీజ్ ఖాన్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఆయన అందరినీ మోసం చేశారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో వైసిపిని ఇంటికి సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. టిజి కుటుంబాన్ని విమర్శించే స్థాయి ఎమ్మెల్యే హాఫీజ్, బివై రామయ్యలది కాదన్నారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్యేలు బాలనాగిరెడ్డి, సాయి ప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం



విజయమనోహరిని అభినందిస్తున్న ఎమ్మెల్యేలు

రైతు సంక్షేమానికి పెద్దపీట వేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మంచి పేరు తీసుకురావాలని మంత్రాలయం, ఆదోని ఎమ్మెల్యేలు వై.బాలనాగిరెడ్డి వై.సాయిప్రసాద్ రెడ్డి కెడిసిసి బ్యాంకు ఛైర్మన్ ఎస్వీ.విజయమనోహరిని కోరారు. శనివారం కర్నూలులో ఆమెను కలిసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యత ఇచ్చారని, రైతులకు అందించే రుణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని తెలిపారు. అంతకుముందు ఛైర్మన్‌గా ఎంపికైనందుకు ఎమ్మెల్యేలకు ఛైర్మన్ విజయమనోహరి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ.మోహన్ రెడ్డి మిఠాయిలు అందించి కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్వీ సుబ్బారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యేలు

మాజీ మంత్రి ఎస్వీ.సుబ్బారెడ్డిని ఎమ్మెల్యేలు వై.బాలనాగిరెడ్డి, వై.సాయిప్రసాద్ రెడ్డి పరామర్శించారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఎస్వీ.సుబ్బారెడ్డిని కర్నూలులో కలిసి ఆరోగ్య పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఒత్తిడికి లోను కాకుండా ప్రధానంగా ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. నాడు ఎన్‌టి.రామారావు స్థాపించిన టిడిపిలో కీలక పాత్ర వహించిన ఎస్వీ.సుబ్బారెడ్డి రాంపురం రెడ్డి సోదరులతో ఉన్న అనుబంధాన్ని మరోసారి గుర్తు చేసుకున్నారు. వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి ఉన్నారు.

బహుజన సమాజాన్ని చైతన్యం చేయాలి

- బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మాదన్న

ప్రజాశక్తి - ఆదోని



మాట్లాడుతున్న భాస్కర్

ప్రస్తుత పరిస్థితుల్లో బహుజన సమాజాన్ని చైతన్యం చేయాల్సిన ఆవశ్యకత ఉందని బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పి.మాదన్న, జిల్లా గౌరవాధ్యక్షులు రామశేషయ్య తెలిపారు. శనివారం ఆదోనిలోని కార్యాలయం ముందు బహుజన టీచర్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ చేశారు. జిల్లా అధ్యక్షులు భాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. మణిపూర్ రాష్ట్రంలో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం దారుణమని తెలిపారు. ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాల విద్యాభివృద్ధికి పాటు పడాలని కోరారు. రిజర్వేషన్ తొలగింపు చర్యలను తిప్పి కొట్టాలని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా బాధ్యులు లక్ష్మన్న, రాము, ఉపాధ్యాయులు అమల్‌నాథ్, చిరంజీవి, జనార్ధన్, రామన్న, వేణుగోపాల్, గోపాల్ పాల్గొన్నారు.

బాడీ బిల్డర్స్ విజేత మహ్మద్

ప్రజాశక్తి - ఆదోని

ఈనెల 23న ఆర్ట్స్ కళాశాలలో జరిగిన హెవీ వెయిట్ బెంచ్ ప్రెస్ బాడీ బిల్డర్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఆదోనికి చెందిన మహ్మద్ విజేతగా నిలిచారని నిర్వాహకులు తెలిపారు. శనివారం ఎయిరోబిట్ జిమ్ మాస్టర్ జిలానీ బాషతో కలిసి మహ్మద్ అవార్డుతోపాటు ధ్రువపత్రాన్ని అందజేశారు. అవార్డు గ్రహీత మాట్లాడుతూ... తన కోచ్ జిలానీ సహకారం వల్ల విజయం సాధించినట్లు తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేందుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. ప్రతిభ చూపిన మహ్మద్‌ను పలువురు అభినందించారు.

ఉచిత కంటి ఆపరేషన్లు విజయవంతం

ప్రజాశక్తి - ఆదోని



ఆపరేషన్ చేయించుకున్న వారికి సూచనలు చేస్తున్న నిర్వాహకులు

అవోపా ఆధ్వర్యంలో ఆదోనిలో 23న నిర్వహించిన ఉచిత కంటి శిబిరంలో ఎంపికైన 125 మంది రోగులకు నంద్యాలలోని శాంతిరామ్ ఆస్పత్రిలో నిర్వహించిన ఆపరేషన్లు విజయంతమైనట్లు అవోపా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనాథ్ గుప్తా, మిర్యాల శ్రీధర్, దాత నరేష్ కాకుబాళ్ తెలిపారు. శనివారం ఆదోనికి తిరిగి వచ్చిన రోగులను కలిసి వారు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పేదల కళ్లల్లో వెలుగు నింపడం ఎంతో సంతృప్తినిస్తోందన్నారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. మహిళా విభాగ్ అధ్యక్ష, కార్యదర్శులు బూదూరు సంగీత, మమతశ్రీ, కోశాధికారి ప్రతాప్, హిమబిందు, సభ్యులు వంకదారు గీత, లావణ్య ఉన్నారు.

బాబుతోనే మహిళల ఆర్థికాభివృద్ధి

- టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి.నాయుడు, ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, టిడిపితోనే మహిళలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి.నాయుడు, నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు శివబాల తెలిపారు. శనివారం తిక్కారెడ్డి అధ్వర్యంలో తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షులు నరవ శశిరేఖ అధ్యక్షతన 'మహాశక్తి' వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా శ్రీమఠం చేరుకొని శ్రీరాఘవేంద్రస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో మహిళల కోసం ప్రకటించిన పథకాలను ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు వివరించాలని కోరారు. రానున్న రోజుల్లో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడబిడ్డ శ్రీనిధి కింద 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకూ నెలకు రూ.1500 ఇవ్వనున్నట్లు తెలిపారు. దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారని చెప్పారు. 'తల్లికి వందనం' కింద ఇంట్లో ఎంత మంది చదివితే అంతమందికి తల్లి ఖాతాలో ఒక్కొక్కరికి రూ.15 వేలు వేస్తారని తెలిపారు. ప్రతి మహిళకూ బస్సు ఉచిత ప్రయాణం కల్పిస్తారని పేర్కొన్నారు. మహిళలకు రక్షణ చట్టం, పదవుల్లో సముచిత స్థానం టిడిపితోనే సాధ్యమని తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి, మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి, పెద్దకడబూరు మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి ఎల్లారెడ్డి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మాధవరం అమర్‌నాథ్ రెడ్డి, అశోక్ రెడ్డి, తెలుగు మహిళ, మహాశక్తి ప్రోగ్రామ్ టీమ్ నాడిగేని నరసమ్మ, రూతమ్మ, సరోజమ్మ, శంకుతలమ్మ, వట్టెప్పగారి నరసింహులు, మేకల నరసింహులు, తిక్కస్వామి, తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, నాడిగేని మహదేవ్, ముని, హనుమంతు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి యోబు, బొగ్గుల నరసన్న, ఐ టిడిపి అధ్యక్షులు సల్మాన్ రాజు, లక్ష్మారి చిదానంద పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి

మొహర్రం వేడుకల్లో ఘర్షణ

- ముగ్గురికి గాయాలు - గ్రామంలో పోలీసు పికెట్

ప్రజాశక్తి-ఆలూరు



గ్రామస్తులతో మాట్లాడుతున్న డీఎస్పీ, సిఐ, ఎస్ఐ

మండలంలోని కమ్మర చేడు గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి మొహర్రం వేడుకల్లో ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు ఘర్షణ పడ్డారు. గ్రామంలో బీసీ కాలనీలో ఉన్న పీర్ల చావిడి దగ్గర ఎస్సీలు అలాయిబలాయి ఆడుతుండగా కాళ్లు తొక్కారనే కారణంతో స్వల్ప ఘర్షణ చోటు చేసుకుంది. తర్వాత ఇరువర్గాలు ఒకరిపైఒక్కరు కర్రలతో, తప్పెళ్లతో, రాళ్లతో దాడులు చేసుకున్నారు. దాదాపు అరగంట పాటు ఇరువురు పరస్పరం దాడులు చేసుకున్నారు. విషయం తెలిసిన వెంటనే ఆలూరు ఎస్ఐ డాక్టర్ నాయక్ సిబ్బందితో గ్రామానికి చేరుకుని ఘర్షణను నివారించే ప్రయత్నం చేశారు. ఇరువర్గాలు ఆవేశంతో వాదనలకు దిగి మహిళలు కారం, రాళ్లు తెచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పత్తికొండ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు రెండు వర్గాలకు సర్ది చెప్పారు. ఈ ఘర్షణలో ముగ్గురికి గాయాలయ్యాయి. మరికొంత మందికి స్వల్ప గాయాలయ్యాయి. గాయాలైన వారిని ఆదోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. గ్రామంలో ఎలాంటి ఘర్షణలూ చోటు చేసుకోకుండా స్పెషల్ పార్టీ పోలీసులతో పికెట్ ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. శనివారం పత్తికొండ ఆర్‌డిఓ మోహన్ దాస్, డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్, ఆర్ఐ బసన్న గౌడ్, పంచాయతీ కార్యదర్శి జిలానీ గ్రామంలో పర్యటించారు. ఘర్షణలకు వెళ్లకుండా ఉండాలని, కేసులు నమోదైతే కుటుంబం ఆర్థికంగా దెబ్బతిని పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని యువతకు, మహిళలకు, ప్రజలకు తెలిపారు. పండగలను సామరస్యంగా చేసుకోవాలని తెలిపారు.

విజయమనోహరికి వైసిపి నాయకుల శుభాకాంక్షలు

ప్రజాశక్తి - మంత్రాలయం



శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

కెడిసిసి బ్యాంకు ఛైర్మన్ ఎస్వీ.విజయమనోహరికి మంత్రాలయం, ఆదోని ఎమ్మెల్యేలు వై.బాలనాగిరెడ్డి, వై.సాయి ప్రసాద్ రెడ్డి, వైసిపి రాష్ట్ర యువజన విభాగం నాయకులు వై.ప్రదీప్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం కర్నూలులో ఆమెను ప్రదీప్‌రెడ్డి కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఇటీవల ఎస్వీ.మోహన్ రెడ్డి సతీమణి ఎస్వీ.విజయమనోహరికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కెడిసిసి బ్యాంకు ఛైర్మన్ బాధ్యతలు అప్పగించారు. ఈ నేపథ్యంలో ఆమెను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఆమె కూడా ఎమ్మెల్యేలకు మిఠాయిలు అందజేసి ఆశీస్సులు పొందారు. మాజీ ఎమ్మెల్యే ఎస్వీ.మోహన్ రెడ్డి, వైసిపి మంత్రాలయం మండలాధ్యక్షులు భీమిరెడ్డి ఉన్నారు.

కమ్మరచేడు ఘటన బాధాకరం

- కాంగ్రెస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి లక్ష్మినారాయణ

ప్రజాశక్తి - చిప్పగిరి



ఆలూరు మండలం కమ్మరచేడు గ్రామంలో మొహర్రం సందర్భంగా మాల, మాదిగల గొడవ బాధాకరమని కాంగ్రెస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిప్పగిరి లక్ష్మినారాయణ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కులమతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసిమెలిసి జరుపుకునే పండుగ మొహర్రమని తెలిపారు. ఏవైనా సమస్యలుంటే పోలీసులకు, గ్రామ పెద్దలకు చెప్పి పరిష్కరించుకోవాలని, మాల, మాదిగలు అన్నదమ్ముల్లా కలిసి ఉండాలని కోరారు. ఇలాంటివి పునరావృతం కాకుండా పోలీసులు గ్రామాల్లో రెండు వర్గాలను కలిపి శాంతియుత వాతావరణం నెలకొల్పాలని తెలిపారు.

IN THE COURT OF THE III ADDL.JUNIOR CIVIL JUDGE : KURNOOL
O.S.No.279/2020

V.Radha Krishna ... Plaintiff
-Vs-
S.K.Chand Basha & others ... Defendants

SUMMONS TO DEFENDANT No.1 AND 2

D1. S.K.Chand Basha S/o S.Kasim saab, aged about 50 years,D.No.45-120C, N.R.Nagar,Kurnool city.
D2. S.K.Kareemulla S/o S.Khaja Hussain, aged about 50 years,D.No.45/120C, N.R.Nagar,Kurnool city.

Please take summons that the above plaintiff has filed above suit seeking permanent injunction in respect of the plaint schedule property i.e., property situated in Sy.No.119/2,plot No.160 of Stantanpuram village within the village limits of Mamidalapadu. In spite of summons through court and registered post you are avoiding the same. Hence this summons. you should appear before the Hon'ble Court on 18-8-2023 by 10.00am, otherwise the matter will be decided in your absence.

By Order
S.SIVA RAMA KRISHNA PRASAD
Advocate for Plaintiff,
KURNOOL.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఇ.పి.నెం.98/2017 ఇన్ ఓ.యస్.నెం.481/2016

టి.ప్రభాకర్ ... డి.హెచ్.ఆర్
-వర్సెస్- వగైరా
సి.హెచ్.నాగరాజు వగైరా ... జె.డి.ఆర్

1వ జె.డి.ఆర్/ రెస్పాండెంటుకు నోటీసు

1. సి.హెచ్.నాగరాజు తండ్రి సి.మద్దిలేటి, వ్యాపారం, ఇంటి.నెం.87/213,కమలానగర్, బి.క్యాంపు పోస్టు, కర్నూలు.
2. యం.ప్రభాకర్ తండ్రి ఎల్లప్ప,రియల్ ఎస్టేట్ వ్యాపారం, ప్లాటు నెం.8,బి.ఆర్.రెడ్డికాలనీ, పందిపాడు గ్రామం, కల్లూరు మండలం,కర్నూలు జిల్లా.

పై నెంబరులో ఇ.పిలో డి.హెచ్.ఆర్,జె.డి.అర్‌లపైన పొందిన డిక్రీని అమలు చేస్తూ జె.డి.ఆర్‌ల తాలుకు ఇ.పి.షెడ్యూలు దాఖాలా ఆస్తిని జప్తి చేసినాడు. సదరు ఆస్తుల యొక్క వేలం షరతులు నిర్ణంచుటకుగాను 12-09-2023 వ తేది వాయిదా ఉన్నది. ఇందులో జె.డి.ఆర్ నెం.1 మరియు జె.డి.ఆర్.నెం.2 అయిన మీకు ఆక్షేపణ వున్న పై తేదిన పై కోర్టులో పగలు 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీపరోక్షమున పై అర్జీని విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది : 12-9-2023

సయ్యద్ షాహబుద్దిన్,
డి.హెచ్.ఆర్ తరపు అద్వకేటు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఇ.పి.నెం.74/2021 ఇన్ ఓ.యస్.నెం.155/2017

హైమావతి ... డి.హెచ్.ఆర్
-వర్సెస్-
కె.ఎల్లారామ కపిలేశ్వర్ ... జె.డి.ఆర్

ఆర్డర్ 21 రూలు 66 సి.పి.సి ప్రకారం జె.డి.ఆర్ కు నోటీసు

కె.ఎల్లారామ కపిలేశ్వర్ తండ్రి రామక్రిష్ణయ్య, ఇంటి.నెం.43/258-8-12-1,నరసింగరావు పేట, కర్నూలు సిటి.

పై నెంబరులో ఇ.పిలో డి.హెచ్.ఆర్, తన ఇ.పి మొత్తం రాబట్టుకొనుటకు జె.డి.అర్ తాలుకు ఇ.పి.షెడ్యూలు దాఖాలా ఆస్తిని జప్తి చేసినాడు. సదరు ఆస్తుల యొక్క వేలం షరతులు నిర్ణంచుటకుగాను 17-08-2023 వ తేది వాయిదా ఉన్నది. ఇందులో జె.డి.ఆర్ అయిన మీకు ఆక్షేపణ వున్న పై తేదిన పై కోర్టులో పగలు 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీపరోక్షమున పై అర్జీని విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

షెడ్యూలు : కర్నూలుజిల్లా, కల్లూరు సబ్-రజిస్ట్రేషన్‌జిల్లా, కల్లూరు మండలం,ఉలిందకొండ గ్రామములో గల సర్వే.నెం.172/ఏ మరియు 172/బి.
మొత్తం విస్తీర్ణం : యక.3.28 సెంట్లు.
తూర్పు : హొటల్ నాగన్న భూమి,
పడమర : బుట్టానడిపెన్న భూమి.
ఉత్తరం : వద్దే వెంకటరాముడు ఇతరులకు అమ్మిన భూమి.
దక్షిణం : బుడ్డా హనుమంతు భూమి.
డి.హెచ్.ఆర్ విలువ : 2,00,000/-

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది : 17-9-2023

ఎ.మధుబాబు
డి.హెచ్.ఆర్ తరపు అద్వకేటు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.పి.నెం.8/2020

యస్.మహబూబ్‌బాష ... అర్జీదారు
-వర్సెస్-
కె.గోపాల్ వగైరా ... రెస్పాండెంట్లు

1వ రెస్పాండెంటుకు నోటీసు

1.కె.గోపాల్ తండ్రి కె.సి.బొజ్జన్న, ఇంటి.నెం.40-814,శ్రీనివాసనగర్, కర్నూలు సిటి.

పై నెంబరులో ఐ.పిలో అర్జీదారు అయిన యస్.మహబూబ్ బాషా తండ్రి యస్.సిలార్‌సాహెబ్ ఇంటి.నెం.44-17-డి2,ప్రకాష్‌నగర్,కర్నూలు అను నతడు 10 రెస్పాండెంటు అయిన కె.గోపాల్‌ను దివాళాదారుగా తీర్మానించమని మరియు 1,2 రెస్పాండెంట్ల మధ్యన జరిగిన 6-12-2019 వ తేదిన జరిగిన షెడ్యూలు ఆస్తి తాలుకు రిజిష్టరు దస్తావేజు నం.14477/2019 రద్దు చేయమని మరియు అర్జీ తాలుకు ఖర్చులు ఇప్పించమని కోరుతూ పై కోర్టులో ఐ.పి అర్జీ దాఖలు చేశారు. ఇందులో మొదటి రెస్పాండెంటు అయిన మీకు కోర్టు నుండి పలుమార్లు నోటీసులు పంపినను మీకు చేరనందున కోర్టువారు మీకు ఈ పత్రిక ద్వారా నోటీసులు తెలుపమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 29-08-2023వ తేది పగలు 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీపరోక్షమున పై అర్జీని విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

మొత్తం విస్తీర్ణం : 266.66 చ.గజాలు.
తూర్పు : ప్లాటు నెం.10, పడమర : ప్లాటు నెం.8.
ఉత్తరం : నంద్యాలరోడ్డు.దక్షిణం :ప్లాటు నెం.17.
కొలతలు : తూర్పు-పడమర:40 అడుగులు.
ఉత్తర- దక్షిణం : 60అడుగులు.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది : 29-8-2023

యస్.వి.క్రిష్ణారెడ్డి,
డి.జనార్ధన్,
అర్జీదారు తరుపు న్యాయవాదులు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S. No.732/2019

యస్.సుల్తాన్ మొతినుద్దీన్ హుస్సేని ... వాది
-వర్సెస్-
యం.వెంకట శివారెడ్డి వగైరా ... ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

యం పద్మావతి భర్త యం.వెంకటేశ్వర్లు, ఇంటి.నెం.40/447-5ఎ, గిప్సన్‌కాలనీ, కర్నూలు.

పై నంబరు దావా లోవాది దావాషెడ్యూలు దాఖాలా ఆస్తిపైన హక్కును ధ్రువ పరచమని, ప్రతివాది ఎరికైనా షెడ్యూలు ఆస్తిని విక్రయించిన సదరు దస్తా వేజు చెల్లదని 2.సదరు ఆస్తిపైన ప్రతివాదిగాని వారి తరుపున మనుషులుగాని ప్రవేశించకుండా కాన్సుక్యూషనల్ ఇన్‌జనక్షన్ ఇప్పిస్తూ, వాది యొక్క హక్కుకు ప్రతివాది ఎలాంటి భంగం కలిగించకుండా మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు అక్షేపణలు వున్న యెడల 10-08-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

షెడ్యూలు :-
కర్నూలు జిల్లా,కర్నూలు మండలం, మామిదాలపాడు గ్రామం, స్టాంటన్‌పురం గ్రామ పంచాయితిలో సర్వే నెం.124/బి1,124/బి3లో ప్లాటు నం.95.
తూర్పు : ప్లాటు నం.77. పడమర : 30 అడుగుల రోడ్డు
ఉత్తరం : ప్లాటు నం. 96. దక్షిణం : ప్లాటు నం.98.
తూర్పు-పడమర: 60 అడుగులు లేదా 18.2880 మీటర్లు
ఉత్తరం-దక్షిణం : 20 అడుగులు లేదా 6.0960 మీటర్లు
మొత్తం విస్తీర్ణం :133.33 చ.గజాలు.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 10-8-2023

B. నాగలక్ష్మీ రెడ్డి
వాది పరం న్యాయవాది,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.445/2022

యస్.ప్రతాప్‌రెడ్డి ... వాది
-ఎదురి-
యస్.మహేశ్వరమ్మ వగైరా ...

ప్రతివాదులు1,2,3వ ప్రతివాదులకు దావా సమన్లు

1). యస్.మహేశ్వరమ్మ భర్త యస్.రుక్మందారెడ్డి, నివాసం, నాయకల్లు గ్రామము, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా.
2. వై.పుష్పావతమ్మ భర్త వై.గోవిందరెడ్డి, నివాసం.ఇంటి.నెం.29-179-58, యస్.బి.ఐ.కాలనీ, నంద్యాల టౌన్, కర్నూలుజిల్లా.
3. బి.శకుంతల భర్త తిరుపతయ్యయాదవ్, ఇంటి.నెం.51-15ఎ,-18-5సి, రాజీవ్‌నగర్, బళ్ళారి చౌరస్తా, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా.

పై నెంబరు దావాలో వాది, ప్రతివాదులపైన దావా షెడ్యూలు దాఖాలా ఆస్తిలో 1/3 భాగం భాగపరిష్కరం చేసి ఇప్పించమని సదరు ఆస్తిపైన ఉత్తరోత్ర వచ్చే లాభాలు ఇప్పించమని మరియు సదరు ఆస్తికి కమీషనరునువేసి, భాగపరిష్కారం చేసి ఇప్పించమని, 1వ ప్రతివాది భర్త యస్.రుక్మాందరెడ్డి 3వ ప్రతివాది పేర వ్రాయించి ఇచ్చిన 29-11-2019 వ తేది,విక్రయ దస్తావేజును రద్దు చేయమని మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని దావా దాఖలు చేసినాడు. ఇందులో 1,2,3 వ ప్రతివాదులైన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 25-8-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు :-
కర్నూలు జిల్లా కల్లూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా,కల్లూరు (మం) నాయకల్లు గ్రామములో సర్వే.నెం.275/1, యక.0.70 సెంట్లు.
తూర్పు : చిన్న భూషమ్మ భూమి,
పడమర : చిన్న భూషమ్మ భూమి
ఉత్తరం : రస్తా, దక్షిణం : లక్ష్మణ్ణ భూమి

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 25-8-2023

సి.వి.రాంప్రసాద్
కె.విజయలక్ష్మి
వాది పరం న్యాయవాదులు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.130/2022

కె.బి.యస్.పరదీప్‌కుమార్ ... వాది
-ఎదురి-
వి.రాజు ... ప్రతివాదులు

ప్రతివాదికి దావా సమన్లు

వి.రాజు తండ్రి వి.నారాయణ వ్యాపారం. ఇంటి.నెం.4-53, వరిముక్కల గ్రామం, దేవనకొండ మండలం, కర్నూలు జిల్లా.

పై నెంబరు దావాలో వాది, ప్రతివాది నుండి దావా మొత్తం రూ.68,120/-, ఇందుపైన ముందు వడ్డీ, కోర్టు ఖర్చులు రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసినారు. ఇందులో ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 17-8-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 17-8-2023

యం.నిత్యజీవరాజు
యు.విజయ్‌కుమార్
వాది పరం న్యాయవాదులు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు 4వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.118/2017

కామిశెట్టి గురవయ్య ... వాది
-వర్సెస్-
జూటూరు గోపాల్ అలియాస్ గోపాలయ్య వగైరా ... ప్రతివాదులు

9వ ప్రతివాదకి దావ సమన్లు

జూటూరు క్రిష్ణభార్గవ్ తండ్రి భాస్కర్, నివాసం.డోర్.నెం.51/918,జె.సి.యస్.కాంప్లెక్స్, కొత్త ఆర్.టి.సి బస్టాండ్ ఎదురుగా, బళ్ళారి రోడ్డు, కర్నూలు.

పై నెంబరు దావాలో వాది, దావా షెడ్యూలు దాఖాలా ఆస్తిని 22-12-2006, 30-10-2007, 02-02-2008, 27-02-2008 అగ్రిమెంటు ప్రకారం రిజిష్టరు చేసి ఇవ్వమని స్పెసిఫిక్ పర్‌ఫార్మెన్స్ ఆఫ్ ది కాంట్రాక్టు విక్రయ దస్తావేజు వ్రాసి ఇవ్వమని మరియు స్వాధీనం చేయమని 2). 1 నుండి 4 వ ప్రతివాదులు రిజిష్టరు దస్తావేజు వ్రాయించని యెడల కోర్టు వారు రిజిష్టరు చేసి ఇవ్వమని 3). అట్లు రిజిష్టరు చేసి ఇవ్వని యెడల ప్రతివాదులు వాదికి రూ.32,00,000/-లు రెండు రూపాయల ప్రకారం వడ్డీతో ఇచ్చులాగున 4). మీన్‌ప్రాఫిట్స్ ఇప్పించమని 5). 02-01-2019 వ తేది 1 నుండి 4,6 నుండి 10 ప్రతివాదులు 11 వ ప్రతివాదిపేర వ్రాయించి ఇచ్చిన రిజిష్టరు దస్తావేజు చెల్లదని మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని దావా దాఖలు చేసినాడు. ఇందులో 9వ ప్రతివాది అయిన నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 07-8-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

SCHEDULE :

ANNEXURE "A" SCHEDULE PROPERTY :

Approved property document No.4357/2009,4733/2009 in survey Nos.403,403/2,404/A & 404/B-2 in Kamala Lodge to an extent of 694.1667 Sq, ft., for each of the floors i.e.,1,2 and 3 floors respectively, in total 2082,5001 sq. ft., in ward No.51, within the limits of Kurnool Municipal Corporation and Kallur Sub –Revenue District and Kurnool Revenue District within the following boundaries :-
Kamala Lodge Building Western side 1,2,3 floors being bounded by:-
East : Property belongs to the defendants. 34 ft
West : Property of Venkata Ramana Complex. 34 ft
North : Corridor in an extent of 5 ft., 20.5 ft
South : Open to Sky. 20.5 ft
Total Plinth Area for 1,2 and 3 floors ad-measuring 2082.5001 Feet.
(Amended as per the Orders in I.A.No.39/2019 and I.A.No.152/2021,dt 02-2023.

ANNEXURE "D" SCHEDULE PROPERTY :

Approved property document No.7530/2012 in survey Nos.403, 403/2, 404/A & 404/B-2 Open place to an extent of 4411.00 Sq, ft., in ward No.51, within the limits of Kurnool Municipal Corporation and Kurnool Sub –Revenue District and Kurnool Revenue District within the following boundaries:-
East : 40 ft. width Road. 35.6 ft
West : Venkata Ramana Complex. 45 ft
North : 30ft.raod for Spencers Shopping Mall 106.6 ft
South : Property belongs to defendants 114.4ft.
Total Plinth Area 4411.00 Sq Feet.

ANNEXURE "E" SCHEDULE PROPERTY :

Approved property document No.74/2013 in survey Nos.403,403/2,404/A & 404/B-2 Open place Spencers shopping Mall shed an extent of 6774.58333 Sq. Ft., in ward No.51, within the limits of Kurnool Municipal Corporation and Kallur Sub –Revenue District and Kurnool Revenue District within the following boundaries:-
East : Property of defendants.114'6 feet
West : Venkata Ramana Complex. 114'6 feet
North : Market Yard.60'2 feet
South : 30 ft. wide road.58.2 feet
Total Plinth Area 6774.58333 Sq Feet.
(Amended as per the Orders in I.A.No.39/2019 and I.A.No.152/2021,dt 02-2023

ANNEXURE "J" SCHEDULE PROPERTY:

Approved property document No.500/2009,5125/2009, in survey Nos.403,403/2,404/A & 404/B-2 to an extent of 493.5 Sq. Ft., in ward No.51, main road, D.No.51/936,Gopi Hotel Building pyki, Southern side portion, Ground Floor within the limits of Kurnool Municipal Corporation and Kallur Sub –Revenue District and Kurnool Revenue District within the following boundaries:-
East : Market Yard.11'.09 feet
West : 40 ft. wide Road-11'09 feet
North:Remaining Property of Defendants. 42 ft
South : Bellary Road. 42 Feet
Total Plinth Area : 493.5 Feet.

ANNEXURE "J" SCHEDULE PROPERTY First FOOLR :

Approved property document No.500/2009, 5125/2009, in survey Nos.403,403/2,404/A & 404/B-2 to an extent of 648.04167 Sq. Ft., in ward No.51, main road, D.No.51/936,Gopi Hotel Building pyki, Southern side portion, 1st Floor within the limits of Kurnool Municipal Corporation and Kurnool Sub –Revenue District and Kurnool Revenue District within the following boundaries:-
East : Market Yard.17'.2 feet
West : 40 ft. wide Road-17.2 feet
(Amended as per the Orders in I.A.No.39/2019 and I.A.No.152/2021, dt 02-2023.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది : 28-7-2022

యస్.శ్రీనివాసరెడ్డిరి
అర్జీదారు తరుపు న్యాయవాది, కర్నూలు.

ఆదోనిలో పట్టపగలే చోరీ

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని షరాఫ్ బజారులో ఉన్న షాపులో పట్టపగలే చోరీ జరిగినట్లు యజమాని ముఖేష్ శనివారం తెలిపారు. నిందితుడు అడిగిన వెండి ఉంగరం కోసం పక్క షాపునకు వెళ్లి తన తమ్ముడు పంకజ్ తెచ్చేలోగా షోకేజ్‌లోని బంగారు ఆభరణాల బాక్సులను తీసుకెళ్లినట్లు తెలిపారు. 1వ పట్టణ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానన్నారు. గతేడాది ఈ దుకాణం పక్కనే ఉన్న షాపులో జరిగిన చోరీ సొత్తును పోలీసులు రికవరీ చేసిన విషయం విదితమే. అదే తరహాలోనే చోరీ జరగడం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

పురుగు మందు తాగి వృద్ధుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని బండగట్టు గ్రామానికి చెందిన శెట్టి బలిజ లింగన్న (76) శనివారం పురుగు మందు తాగి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు గత కొంతకాలంగా టిబి, ఆయాసం వ్యాధితో బాధపడుతుండేవారు. మనస్తాపానికి గురై పురుగుమందు తాగడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారు. మృతునికి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

అనారోగ్యంతో మాజీ సీనియర్ విలేకరి మృతి

ప్రజాశక్తి- దేవనకొండ

మండలంలోని కె.వెంకటాపురం గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు శివరాముడు (57) గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక శనివారం మృతి చెందారు. మృతుడు ఆంధ్రజ్యోతి, ఆంధ్రభూమి దినపత్రికల్లో అనేక సంవత్సరాలుగా పనిచేశారు. మృదుస్వభావి, సౌమ్యుడుగా గుర్తింపు పొందిన ఆయన మృతి బాధాకరమని ఎపియుడబ్ల్యుజె మండల అధ్యక్షులు పురుషోత్తం గౌడ్ పేర్కొన్నారు. మండల కమిటీ సభ్యులు మృతుని కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతునికి భార్య, నలుగురు కుమార్తెలు ఉన్నారు. ఆయన మృతితో కుటుంబ సభ్యుల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. సిపిఐ రాష్ట్ర, జిల్లా నాయకులు రామచంద్రయ్య, గిడ్డయ్య, నబి రసూల్, రాజా సాబ్, సిపిఎం జిల్లా నాయకులు వీర శేఖర్, సిఐటియు మండల కార్యదర్శి అశోక్‌లు శివరాముడు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



కార్యకర్తను పరామర్శిస్తున్న బీవీ

టిడిపి కార్యకర్తలకు బీవీ పరామర్శ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి పార్టీ కార్యకర్తలను పరామర్శించారు. అండగా ఉంటామని బీవీ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. పట్టణంలోని 5వ వార్డు శివన్న నగర్‌కు చెందిన నిరుపేద టిడిపి కార్యకర్త సంజీవులు అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలుసుకొని స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయనకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే మండలంలోని కలుగొట్ల గ్రామానికి చెందిన బీసీ సాధికార సమితి (ఈడిగ సంఘం) జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్‌ను పరామర్శించారు. శంకర్ అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలుసుకొని గ్రామానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఒక వైద్యునిగా తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు.

మోటార్ సైకిల్ అదుపుతప్పి యువకుడు మృతి

ప్రజాశక్తి - గోనెగండ్ల



మొహర్రం పండగ వేళ అలువాల గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. మొహర్రం వేడుకలకు బయల్దేరిన యువకుడు మధ్యలోనే బైక్ అదుపు తప్పి మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. ఈ సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తుల వివరాల మేరకు... మండలంలోని అలువాల గ్రామానికి చెందిన కురువ రామాంజనేయులు (27) ఐరన్‌బండ గ్రామంలో తన మామ నిర్వహించే మొహర్రం వేడుకలకు హాజరు కావడానికి శుక్రవారం రాత్రి మోటార్ సైకిల్‌పై బయల్దేరారు. కులుమాల గ్రామ సమీపంలో మోటార్ సైకిల్ అదుపు తప్పడంతో రోడ్డు పక్కన ఉన్న గుంతలో పడిపోయి మృతి చెందారు. శనివారం ఉదయం రోడ్డు పక్క గుంతలో మోటార్ సైకిల్ పడి ఉండడాన్ని గుర్తించిన స్థానికులు నీటికుంట దగ్గరికి వెళ్లి చూశారు. రామాంజనేయులును గుర్తించి అతని కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. మృతుడికి భార్య సరస్వతి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడంతో రామాంజనేయులు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరుకు తరలించి, ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మహారాజ శ్రీ కర్నూలు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.137/2023

స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా,
Retail Assets Small Enterprises Credit Cell (RASMECC) Kurnool Rep. by its మేనేజర్,
-వర్సెస్-
డాక్టర్.యస్.ప్రవీణ్ కుమార్ రెడ్డి తండ్రి రామ్‌మోహన్‌రెడ్డి, ప్రొప్రైటర్ యం/యస్ ప్రవీణ్ సూపర్ స్పెషాలిటి దంతవైద్యశాల, ఇంటి.నెం.87/394-2, శ్రీలక్ష్మినగర్, కర్నూలు. ... ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

పై నెంబరు దావాలో వాది, ప్రతివాది అయిన మీనుండి దావా మొత్తం రూ.7,71,944/- ఇందుపైన ముందు వడ్డీ,కోర్టు ఖర్చులు రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసినారు. ఇందులో ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 04-09-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 04-09-2023

యస్.షకీల్ అహ్మద్
వాది పరం న్యాయవాది,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.785/2021

టి.వెంకట క్రిష్ణారావు ... వాది
-ఎదురి-
యం.రామాంజనేయులు పోతి వారసులు
యం.రంగమ్మ వగైరా ... ప్రతివాదులు


1,2 ప్రతివాదులకు దావా సమన్లు

యం.రంగమ్మ భర్త లేటు యం.రామాంజినేయులు, యం.వీరేష్‌కుమార్ తండ్రి యం.రామాంజినేయులు, ఇద్దరి నివాసం, ఇంటి.నెం.బి/సి-4, బి.క్యాంపు,కర్నూలు.

పై నెంబరు దావాలో వాది, ప్రతివాదుల నుండి దావా మొత్తం రూ.2,64,420/-లు,ఇందుపైన ముందు వడ్డీ, కోర్టు ఖర్చులు లేటు రామాంజనేయులు తాలుకు ప్రతివాదుల స్వాధీనము వుండే ఆస్తిపైన రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసినారు. ఇందులో 1,2 ప్రతివాదుల స్వాధీనము అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 29-8-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది : 29-8-2023

యల్.విశ్వనాథం
వాది పరం న్యాయవాది, కర్నూలు.




పెద్ద పులులను కాపాడుకోవాలి

- ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి
- ఘనంగా అంతర్జాతీయ పులుల దినోత్సవం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

అటవీ సంపదను, పెద్ద పులులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి తెలిపారు. శనివారం నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లోని వైఎస్ఆర్ సెంటీనియల్ ఆడిటోరియంలో జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, శాసనమండలి సభ్యుడు ఇసాక్ భాషా, అడిషనల్ ఎస్‌పి వెంకట్రాముడు, డిఎఫ్ఒ వినీత్ కుమార్, డిఎఫ్ఓ సతీమణి రూపక్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ పులుల సంరక్షణలో భాగంగా ప్రతి సంవత్సరం జూలై 29వ తేదీ గ్లోబల్ టైగర్ డే వేడుకలు జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. అడవులు, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గత ఐదు రోజుల నుండి నంద్యాల అడవి డివిజన్ పరిధిలో అనేక కార్యక్రమాలు జరిగాయన్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుత అడవులను సంరక్షించే కీలకపాత్ర ఫారెస్ట్ అధికారులదేనన్నారు. నల్లమల్ల ఫారెస్ట్ ఎన్నో ఆయుర్వేద మొక్కలకు నిలయమన్నారు. ఈ ప్రాంతంలో దొరకని మొక్క అంటూ లేదన్నారు. నల్లమల్ల అటవీ ప్రాంతంలో ఎన్నో శివాలయాలు అంతర్భాగంగా ఉన్నాయని తెలిపారు. శ్రీశైలం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో అడవులు విపరీతంగా నరకబడి కొండలను తలపించేలా ఉండేవని, టైగర్ ప్రాజెక్ట్ ఏర్పడిన తర్వాత అటవీ అభివృద్ధికి ఫారెస్ట్ అధికారులు కీలక పాత్ర పోషించారని, ఆయన ఈ సందర్భంగా వారిని ప్రశంసించారు. పర్యావరణం, ప్రకృతి అడవులతో ముడిపడి ఉన్నాయని, చెట్లు సమృద్ధిగా పెరిగితే వాటి ఆధారంగానే వర్షాలు వస్తాయన్నారు. గత 15 సంవత్సరాల నుండి చూస్తే అటవీ ప్రాంతంలో పుల్లల సంఖ్య రెట్టింపు అయ్యాయని తెలిపారు. డిఎఫ్ఒ వినీత్ కుమార్ మాట్లాడుతూ 1973లో టైగర్ ప్రాజెక్ట్ ఏర్పాటై పులుల సంరక్షణకు రష్యాలో జరిగిన సమావేశంలో బీజం పడిందని, నాటి నుండి ప్రతి ఏడాది జులై 29న గ్లోబల్ టైగర్ డే వేడుకలను జరుపుకుంటున్నామన్నారు. దేశంలో 52 టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లు ఉన్నాయన్నారు. 5 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో నల్లమల అటవీ ప్రాంతం వుందని చెప్పారు. డిఎఫ్ఒ సతీమణి మాట్లాడుతూ అడవికి ఆయువుపట్టు అయిన చెంచుల జీవన విధానాలను, వారు అడవికి చేసే సేవలను కొనియాడారు. అనంతరం గత ఐదు రోజుల నుండి నంద్యాల అటవీ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి వివిధ రేంజ్‌లలోని పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన డ్రాయింగ్, వ్యాసరచన, వక్తృత్వ క్విజ్ పోటీలలో విజేతలకు, అటవీ సంరక్షణలో ప్రతిభ కనబరిచిన అటవీ అధికారులకు బహుమతి, ప్రశంసా పత్రాలు అతిధులు అందజేశారు. కార్యక్రమంలో డిఎస్‌పి, ఇతర పోలీస్ సిబ్బంది, అటవీ శాఖ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



క్విజ్ పోటీల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ప్రశంస పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, డిఎఫ్ఒ

మణిపూర్ ఘటనపై ఆందోళనలు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

మణిపూర్‌లో మారణకాండ కొనసాగుతోంది. అక్కడి రాష్ట్ర ప్రభుత్వమైన బిజెపి ఘటనకు అగ్గిరాజేయడం, మారణ కాండను ఆపడానికి కేంద్రం చర్యలు చేపట్టకపోవడంతో మణిపూర్‌లో వందలాది మంది బలవుతున్నారు. వేలాది మంది నిరాశ్రయులుగా మారుతున్నారు. ఈ ఘటనపై జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు కొనసాగాయి. జిల్లా వ్యాప్తంగా ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీలు, పలు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కొన్ని ప్రాంతాల్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాలు కూడా నిర్వహించారు. పలు ప్రాంతాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. మణిపూర్ ప్రజలకు, దేశంలోని మహిళలకు ప్రధానమంత్రి క్షమాపణలు చెప్పాలని, లా అండ్ ఆర్డర్‌ను కంట్రోల్ చేయడంలో విఫలమైన వారి డబల్ ఇంజన్ ప్రభుత్వంకు బాధ్యత వహిస్తూ ప్రధాన మంత్రి, కేంద్ర హెూంమంత్రి, మణిపూర్ సిఎంలు వెంటనే రాజీనామా చేయాలని వక్తలు డిమాండ్ చేశారు. మణిపూర్‌లో క్రైస్తవులపై, మహిళలపై జరుగుతున్న అమానవీయ చర్యలను ముక్తకంఠంతో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మూడు నెలల నుండి మణిపూర్‌లో 249 చర్చిలు, 17 దేవాలయాలు, పలు విద్యాసంస్థలు, వేల ఇల్లు, జాతుల వైరుధ్యం వల్ల నేలమట్టం అయ్యాయని, 120 మంది పౌరులు మరణించినా, అన్ని ప్రభుత్వ వ్యవస్థలు అచేతనమై ఆఖరికి సుప్రీం కోర్టు, 'మీరు చర్యలు తీసుకుంటారా లేక మమ్మల్ని చర్యలు తీసుకోమంటారా?' అని కోప్పడే వరకు ప్రధానమంత్రి మౌనం వీడలేదన్నారు. ప్రపంచం లోని అన్ని ప్రధాన వార్తాపత్రికల్లో మణిపూర్ అఘాయిత్యాల గురించి మొదటి పేజీలో వచ్చే వరకు ప్రధాని, కేంద్ర హోంమంత్రి, మణిపూర్ సిఎం ఏమీ జరగనట్లు బయట ప్రపంచానికి ఏమీ తెలియకూడదనే ఇందంతా చేస్తున్నారని ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి.

జలాశయాలకు నీరు...

శ్రీశైలం, తుంగభద్ర జలాశయాలకు వరద నీరు వచ్చి చేరుతున్నాయి. శ్రీశైలానికి జూరాల డ్యాం గేట్ల ద్వారా 1,52,010 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 28,825 క్యూసెక్కులు, సుంకేసుల ద్వారా 2,181 క్యూసెక్కులు కలిపి మొత్తంగా 1,83,016 క్యూసెక్కుల నీరు డ్యాంలోకి వచ్చి చేరుతున్నాయి. జలాశయ ప్రస్తుత నీటి మట్టం 836 అడుగులుగా, ప్రస్తుత నీటి నిల్వ 56.2910 టిఎంసిలుగా ఉంది. తుంగభద్ర జలాశయానికి ఎగువ కర్ణాటక నుంచి 90,793 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతున్నాయి. జలాశయ ప్రస్తుత నీటి మట్టం 1621.80 అడుగులుగా, ప్రస్తుత నీటి నిల్వ 66.521 టిఎంసిలుగా ఉంది.

అవీ..ఇవీ..అన్నీ...

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నంద్యాల కలెక్టర్ కార్యాలయం వద్ద 8 గంటల నిరాహార దీక్ష చేపట్టారు. ఇటీవల మృతి చెందిన కేరళ మాజీ సిఎం ఊమెన్ చాందీని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో నివాళులు అర్పించారు. చంద్రశేఖర్ ఆజాద్ సందర్భంగా పలు ప్రాంతాల్లో నివాళి కార్యక్రమాలు నిర్వహించారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎఐఎస్ఎఫ్, ఎఐఎస్ఎ, టిఎన్ఎస్ఎఫ్, ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘాలు విద్యా సంస్థల బంద్ చేపట్టాయి.



శ్రీశైలానికి కొనసాగుతున్న వరద

- క్రమంగా పెరుగుతున్న నీటి మట్టం

ప్రజాశక్తి- శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం జలాశయానికి ఎగువ పరివాహక ప్రాంతాల నుండి వరద నీటి ప్రవాహం కొనసాగుతూ ఉండడంతో క్రమంగా జలాశయ నీటిమట్టం పెరుగుతోంది. శనివారం సాయంత్రం 6 గంటల సమయానికి జూరాల నుండి గేట్ల ద్వారా 1,19,070 క్యూసెక్కులు, ఉత్పత్తి ద్వారా 29,805 క్యూసెక్కులతో కలిపి 1, 48,875 క్యూస్సెక్కులు, సుంకేసుల ద్వారా 2181 క్యూసెక్కుల నీటితో కలిపి మొత్తం 1,51,056 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండడంతో జలాశ నీటిమట్టం క్రమంగా పెరుగుతూ 8 3 7.90 అడుగులకు చేరింది. నీటి నిలువ సామర్థ్యం 58.8171 టీఎంసీలుగా నమోదయింది. ప్రస్తుతానికి రెండు జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తిని కొనసాగించడం లేదు.

హొళగుంద : తుంగభద్ర జలాశయానికి ఎగువ కర్ణాటక నుంచి 90,793 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతున్నాయి. జలాశయ ప్రస్తుత నీటి మట్టం 1621.80 అడుగులుగా, ప్రస్తుత నీటి నిల్వ 66.521 టిఎంసిలుగా ఉంది.

వర్షం వస్తే బురదమయమే..

- దళిత కాలనీ రోడ్లు అధ్వానం
- ఇబ్బందుల్లో ప్రజలు, విద్యార్థులు - పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి - కొత్తపల్లి

కొత్తపల్లి మండలం నందికుంట గ్రామంలో దళిత కాలనీ రోడ్లు అద్వానంగా మారాయి. రోడ్లపైనే వర్షపు నీరు చేరి దళిత కాలనీ బురదమయంతో నిండి నిత్యం ప్రజలు, పాఠశాలకు వెళ్లాల్సిన విద్యార్థులు, దళిత కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. బురద నీటిలోనే వెళ్లాల్సిన దుస్థితి చోటుచేసుకుంది.

కొత్తపల్లి మండలం నందికుంట గ్రామంలో ఉన్న దళిత కాలనీ వాసులు రోడ్లపై మురుగునీరు ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా దళిత కాలనీ సమస్య మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా ఉంది. దళిత కాలనీవాసులు కాలనీ నుంచి బస్టాండ్‌కు వచ్చే రోడ్డులో ఇరువైపులా ఉన్న వారు కాల్వలను పూడ్చి ఇల్లు నిర్మించుకున్నారు. దీంతో వర్షపు నీరు ప్రవహించడానికి కాలువలు లేకపోవడంతో రోడ్లపై నిలువ ఉంటోంది. ఆ నీటిలో దోమలు వృద్ధి చెంది కాలనీవాసులను రోగాల బారిన పడేస్తున్నాయి. కాలనీలో బురదమయమైన రోడ్లపై వాహనాలు, పాదాచారులు, పాఠశాలకెళ్లే విద్యార్థినీ విద్యార్థులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలం వస్తే రోడ్లపై వృద్ధులు, చిన్నారులు, వాహనదారులు నెమ్మదిగా వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. అదుపుతప్పి కింద పడితే గాయాలబారిన పడాల్సిందే. ఈ సమస్య సంవత్సరాల నుంచి కొనసాగుతున్నప్పటికీ అధికారులు గానీ, స్థానిక ప్రజాప్రతినిధులు గానీ పట్టించుకోవడం లేదు. గ్రామానికి పలు ప్రభుత్వ కార్యక్రమాల నిమిత్తం ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు వస్తున్నా మురికి కుంటలను చూసి వెళ్ళిపోతున్నారే తప్ప సమస్య పరిష్కరించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఈ సమస్యపై పంచాయతీ సెక్రెటరీకి ఎన్నిసార్లు విన్నవించినా స్పందన లేదని దళిత కాలనీ వాసులు చంద్ర రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోకి ఎరవైనా రాజకీయ నాయకుడు వచ్చినప్పుడు, పండగ సందర్భాల్లో మాత్రమే పారిశుధ్య కార్మికులతో అధికారులు రోడ్లను శుభ్రం చేస్తున్నారు. ఆ తర్వాత మళ్లీ రోడ్లను పట్టించుకునే నాధుడే ఉండరని దళిత కాలనీ వాసులుఎ వాపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి వర్షపు నీరు రోడ్డుపై నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని దళిత కాలనీవాసులు కోరుతున్నారు.


బురదమయంగా మారిన రోడ్డు

ఘనంగా ముగిసిన 'మొహర్రం'


బనగానపల్లె పట్టణంలో మొహరం ముగింపు వేడుకల్లో పాల్గొన్న నవాబు వంశీయులు మీర్ ఫజల్ అలీ ఖాన్

ప్రజాశక్తి - బనగానపల్లె

నంద్యాల జిల్లా వ్యాప్తంగా మొహర్రం వేడుకలు శనివారం ఘనంగా ముగిశాయి. బనగానపల్లె పట్టణంలోని నవాబు కోట నుండి నవాబు వంశీయులు మీర్ ఫజల్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో షియా ముస్లింలు మాతం నిర్వహిస్తూ జుర్రేరు వాగు వరకు ర్యాలీ నిర్వహించారు. ఊరేగింపులో షియా ముస్లింలు విషాద గేయాలు అలపిస్తూ, ఎదపై చురకత్తులతో రక్తం చిందేలా కొట్టుకుంటూ మాతం నిర్వహించారు. ఈ నెల 20న ప్రారంభమైన మొహర్రం వేడుకలు మహమ్మద్ ప్రవక్త మనుమలైన హసన్, హుస్సేన్‌ల మృతికి సంతాప సూచకంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నవాబు కోటనుంచి ప్రారంభమైన పీర్ల ఊరేగింపు పోస్టాఫీసు, ఆస్థానం, సర్కిల్ కార్యాలయం, పాతబస్టాండ్ మీదుగా బయలుదేరి జుర్రేరు గట్టున పీర్లను నీళ్ల చల్లి దట్టీలను ఒక ప్రత్యేక పేటికలో ఉంచటంతో ముగిసింది. ఊరేగింపులో నవాబు వంశీకులు నవాబ్ మీర్ ఫజల్ ఆలీఖాన్, ఆయన కుమారుడు మీర్ గులాం అలీఖాన్ వారి కుటుంబీకులు పాల్గొన్నారు. మొహర్రం సంతాప సూచకంగా పట్టణంలో సినిమా హాళ్ళు బంద్ చేశారు. ఈ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరకుండా బనగానపల్లె సిఐ తిమ్మారెడ్డి (మిగతా 6వ పేజీలో..)



పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మండలంలోని గాలి చెన్నయ్యపాలెంను పరిశుభ్రమైన గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుకోవాలని పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సర్పంచి కంచర్ల శోభారాణి, ఉప సర్పంచ్ కంచర్ల చిన్న లింగారెడ్డి గ్రామ ప్రజలను కోరారు. శనివారం గ్రామంలోని రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను, డ్రైనేజీల పూడికను కార్మికులతో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధి, పరిశుభ్రంగా ఉంచడం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. చెత్తను రోడ్ల వెంట వేయకుండా పారిశుద్ధ సిబ్బందికి మాత్రమే ఇవ్వాలన్నారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ ప్రబలే అవకాశం ఉందని, దోమల నివారణ కోసం గ్రామంలో ఫాగింగ్ చేస్తామన్నారు. శానిటేషన్ ప్రక్రియ నిరంతరంగా చేపడతామన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు సహకరించాలని కోరారు.

వక్కిలేరుకు జలకళ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ శివార్లలో ఉన్న వక్కిలేరుకు జలకళ వచ్చింది. వర్షాలు లేక రెండు నెలలుగా వక్కిలేరులో చుక్కనీరు లేకుండా ఎండిపోయి ఉంది. దీంతో చుట్టుపక్క ప్రాంతాల రైతులు, రజకులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వక్కిలేరు పరివాహక ప్రాంతంలో ఉన్న బోర్లలో భూగర్భ జలాలు అడుగంటాయి. దీంతో రైతులు సాగు చేసిన పంటలకు నీరు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు, ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు వక్కిలేరుకు నీరు వచ్చి చేరింది. దీంతో వక్కిలేరు పరివాహక ప్రాంత రైతుల బోర్లు రీఛార్జ్ కావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.



చెంచు గిరిజనులకు టార్పాలిన్ పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఆత్మకూరు మండలం నల్లకాలువ గ్రామ శివారులో ఉన్న రుద్రకోడూరు చెంచు గూడెం వాసులకు టార్పాలిన్ పట్టాలను శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి శనివారం పంపిణీ చేశారు. గతంలో చెంచు గిరిజనులు తమ గృహాలు వర్షానికి కారుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఐటీడీఏ అధికారులను ఈ సమస్యను పరిష్కరించమని ఆదేశించారు. దీంతో ఐటిడిఎ పిఒ రవీంద్రనాథ్ రెడ్డి సీసీడీపీ నిధుల నుంచి 26 మంది లబ్ధిదారులకు టార్పాలిన్ పట్టాలను కొనుగోలు చేసి ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎమ్మెల్యే అనేక స్వచ్ఛంద సంస్థలను రప్పించి చెంచుల అభివృద్ధి కోసం కార్యక్రమాల్లో భాగం చేయించారని చెప్పారు. అందులో భాగమే చెంచుల పొలాల్లో మామిడి మొక్కలు నాటించడం, గతంలో చెంచులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఇప్పించారని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు ఎన్ఎస్ సయ్యద్ మీర్, మండల అధ్యక్షులు డి రాజమోహన్ రెడ్డి, ఎంపీపీ తిరుపాలమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ బాలస్వామి యాదవ్, జడ్పిటిసి శంకర రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సురేష్, నల్లకాలువ సర్పంచ్ వెంకట రమణ, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజగోపాల్, ఆత్మకూరు పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు విజయ్ చౌదరి, సుల్తాన్, వాల్మీకి హరి, మైనారిటీ జిల్లా అధ్యక్షులు యునుస్, మాజీ కౌన్సిలర్లు, మండల కో ఆప్షన్ మెంబర్ మౌలాలి, వెలుగోడు కో ఆప్షన్ మెంబర్ సులేమాన్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విక్రమ్ సింహ నాయక్, అధికారులు పాల్గొన్నారు.



పేదలను ఆదుకోవడమే లక్ష్యం

- వసుధ ఫౌండేషన్ అధ్యక్షులు టంగుటూరి శీనయ్య

ప్రజాశక్తి - బనగానపల్లె

పేద ప్రజలను ఆదుకోవడమే వసుధ ఫౌండేషన్ లక్ష్యమని వసుధ ఫౌండేషన్ కర్నూల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఆయన కార్యాలయంలో వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు పుట్టిన రోజు సందర్భంగా టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆరోగ్యం బాగాలేని ముగ్గురికి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంతెన వెంకట రామరాజు సేవలు సమాజంలో శాశ్వతమైనవని తెలిపారు. ముఖ్యంగా విద్య, వైద్యానికి వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంతో ఆర్థిక సాయం అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఇతర సామాగ్రిని గతంలో పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సింగల్ విండో మాజీ అధ్యక్షుడు మల్లారెడ్డి, టిడిపి నాయకులు కొణిదెల పుల్లారెడ్డి, యాగంటిపల్లె తపాలా పెద్ద దస్తగిరి, ఆర్యవైశ్య సంఘం నాయకులు బింగిమళ్ళ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు నాగరాజు, మనోహర్, శ్రీనివాసులు, కోడి నాగేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


అనారోగులకు ఆర్థిక సాయం చేస్తున్న టంగుటూరి శీనయ్య

ఎఫ్ఆర్ఎస్ యాప్ రద్దు చేయాలి

ప్రజాశక్తి -నందికొట్కూరు టౌన్

ఎఫ్ఆర్ఎస్ యాప్ ప్రభుత్వం ఇచ్చిన సెల్‌లో ఇన్‌స్టాల్ కావడం లేదని వర్క్ చేయటానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వ్యకాస జిల్లా సహ కార్యదర్శి పిపకీరి సాహెబ్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఈ హరిత, బి శివలక్ష్మి, పి మదర్ బి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఎఫ్ఆర్ఎస్ యాప్ రద్దు చేయాలని, అంగన్వాడీ వర్కర్స్ పై పని భారం తగ్గించాలని సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ ఐసిడిఎస్ సిడిపిఒ కోటేశ్వరమ్మకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కూడా మూడు రకాల యాప్‌లలో పనిచేస్తున్నామని, ఆ యాప్‌లు కూడా కుటుంబ సభ్యుల సెల్‌లో అతి కష్టం మీద పనిచేస్తున్నాయని, దీనికి తోడు ఎఫ్ఆర్ఎస్ యాప్ కచ్చితంగా డౌన్లోడ్ చేసి లబ్ధిదారులకు ఎఫ్ఆర్ఎస్ చేయాలని అధికారులు తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నారన్నారు. అంగన్వాడి వర్కర్లకు ఇచ్చిన సెల్ లు 90 శాతం పనిచేయడం లేదన్నారు, నాణ్యమైన సెల్ లు ఇచ్చి ఒక్కరోజు ట్రైనింగ్ ఇచ్చినట్లయితే పని చేయగలుగుతారన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు కృషిబ్బి, పద్మావతమ్మ, రవణమ్మ, అనురాధ, రాములమ్మ, సాజిదాబి, ఉమా బేబీ, శ్యామలమ్మ పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న నాయకురాళ్లు


విశాలాంధ్ర విలేకరి శివను పరామర్శిస్తున్న

విలేఖరి శివను పరామర్శించిన భూమా

ప్రజాశక్తి - చాగలమర్రి

స్థానిక మెయిన్ బజార్ కాలనీలో నివాసం ఉంటున్న విశాలాంధ్ర మండల విలేకరి శివను టిడిపి నియోజకవర్గ యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి శనివారం పరామర్శించారు. శివ ఇటీవల గుండెపోటుకు గురై కర్నూలు హాస్పిటల్‌లో స్టంట్ వేయించుకుని శుక్రవారం రాత్రి చాగలమర్రికి వచ్చారు. శివ అనారోగ్య విషయం తెలుసుకున్న భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, ఎంఎస్ ఆన్సర్ భాషలు ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. అన్ని విధాల ఆదుకుంటామని, ఏ సమస్య వచ్చినా తమ వద్దకు రావాలని శివకు భరోసానిచ్చారు. పరామర్శించిన వారిలో కొలిమి హుస్సేన్ వల్లి, సల్ల నాగరాజు, కొలిమి మాబు షరీఫ్, గుత్తి నరసింహులు, ఎన్ఎండి రఫీద్దీన్, ముల్లా అజీమ్, ఆకుల ఇర్షాద్ ముల్లా గఫార్, మౌలాలి, హనీఫ్, బషీర్, కామిశెట్టి రమేష్, ఓబులేష్, గంగుల భాస్కర్ ఉన్నారు,

సచివాలయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - వెలుగోడు

వెలుగోడు పట్టణంలోని సచివాలయం -1, వేల్పనూరు సచివాలయాలను ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి శనివారం ప్రారంభించారు. అనంతరం వేల్పనూరు సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. రేగడ గూడూరు జెఎల్‌జి గ్రూపు మహిళలకు రూ.1.26 కోట్లతో కూడిన చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో శిల్పా భువనేశ్వర రెడ్డి, దేశం తిరుపం రెడ్డి, అంబాల ప్రభాకర్ రెడ్డి, మండల అధికారులు, సచివాలయాల ఉద్యోగులు నాయకులు పాల్గొన్నారు.


దరఖాస్తుదారుడికి ధ్రువపత్రాన్ని అందజేస్తున్న శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి


ప్రభుత్వాస్పత్రిలో పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్న సీనియర్ న్యాయవాది రంగారెడ్డి శిష్యులు

రోగులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - డోన్

సీనియర్ న్యాయవాది రంగారెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా డోన్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, గర్భవతులకు, బాలింతలకు ప్రార్థన సమయం ఆధ్వర్యంలో రొట్టె, పప్పు, గుడ్డు సీనియర్ న్యాయవాది రంగారెడ్డి శిష్యులు ఎస్టీ అరుణ్, మధుసూదన్ రెడ్డి, ఎస్.జబివుల్లా, శ్రీరాములు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రార్థన సమయం నిర్వాహకులు జాన.ప్రభాకర్ మాట్లాడుతూ వర్ధంతి సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే సేవలందించడం అభినందనీయమన్నారు. వర్ధంతిని గుర్తుపెట్టుకుని చేసే సాయం చిరస్థాయిగా గుర్తుండిపోతుందన్నారు.

మద్దిలేటి స్వామి ఆలయ ఆదాయం రూ. 5.75 లక్షలు

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన మద్దిలేటి స్వామి వారి దర్శనం టికెట్లు, ప్రసాదం, కేశఖండనం, బాడుగలు, లీజులు మొదలగు వాటి ద్వారా రూ.5 లక్షల 75 వేల 742 ఆదాయం వచ్చినట్లు దేవస్థానం ఈవో పాండురంగారెడ్డి, ఆలయ చైర్మన్ సీతారామ చంద్రుడు శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 31న అంగళ్లు, ఇతర వాటిపై బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

త్యాగానికి చిహ్నం మొహర్రం : బిసి ఇందిర

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని ఆస్థానం సమీపంలో మొహర్రం పండుగను పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా శనివారం భక్తులకు షర్బత్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిసి ఇందిరా మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ త్యాగ చిహ్నమే మొహర్రం అన్నారు. బనగానపల్లె పట్టణంలో హిందూముస్లింలు ఐక్యమత్యంగా చేసుకునే పండగ మొహర్రం అన్నారు. ఈ పండగ రెండు తెలుగు రాష్ట్రాలలో హైదరాబాద్ తర్వాత బనగానపల్లెలోనే ఘనంగా జరుగుతుంది. కార్యక్రమంలో టిడిపి ముస్లిం మైనార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు అన్వర్ సాహెబ్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, నాయకులు అల్తాఫ్ హుస్సేన్, టిప్ టాప్ కలాం, ఆర్షద్, ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



షరబత్ పంపిణీ చేస్తున్న బీసీ ఇందిరా

9 నెలల్లో ముచ్చుమర్రి పూర్తి ఘనత చంద్రబాబుదే

- 1న టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాక
- జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్

ప్రజాశక్తి - పగిడ్యాల

ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాన్ని 9 నెలల్లో పూర్తి చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదేనని నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ అన్నారు. శనివారం పగిడ్యాల మండలం లోని ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాన్ని వారు సందర్శించారు. ఆయన మాట్లాడుతూ 1న టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాన్ని సందర్శించేందుకు వస్తున్నారన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉందన్నారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ద్వారా 16 పంపులతో రైతులకు సాగునీరు అందించడం జరిగిందన్నారు. ఓర్వకల్లు మండలంలో ఏపీఐఐసీ కింద 13,500 ఎకరాలు భూ సేకరణ చేసి ఇండస్ట్రియల్ పార్కు అప్పజెప్పడం జరిగిందన్నారు. ఇక్కడ ఇండస్ట్రియల్ వస్తే ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి నీటిని తీసుకు పోయేందుకు మాండ్ర శివానందరెడ్డి ప్రపోజ్ చేశారన్నారు. 2019 టిడిపి ఓటమి చెందిందన్నారు. అధికారులకు వచ్చిన వైసిపి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు అన్నారు. నాలుగున్నర సంవత్సరములు ఇక్కడి నుంచి ఇండస్ట్రియల్‌కు నీరు ఇవ్వలేదన్నారు. దీంతో కొన్ని కంపెనీలు వెనక్కి వెళ్లిపోయారు. వైసిపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఓర్వకల్లు మండలం ఎడారిగా మారిందన్నారు. రాబోయే టిడిపి ప్రభుత్వంలో ఇలాంటి ప్రాజెక్టులన్ని పూర్తిచేసేందుకు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని ప్రాజెక్టులను సందర్శించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వీరం ప్రసాద్ రెడ్డి, గిత్త జయసూర్య, పలుచని మహేశ్వర్ రెడ్డి, పగడం శేఖర్, ఓబుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ఎత్తిపోతల పథకం పంపుహౌస్‌ను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

అడవులను కాపాడుకుందాం

- రుద్రవరం రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు

ప్రజాశక్తి - రుద్రవరం

అడవులను కాపాడుకుని, పెద్ద పులులను రక్షించుకుందామని రుద్రవరం రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు తెలిపారు. శనివారం స్థానిక ఫారెస్ట్ కార్యాలయంలో టైగర్స్ డే సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి 29 తేదీ వరకు నంద్యాల జిల్లా ఫారెస్ట్ అధికారి వినీత్ కుమార్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లమల అటవీ ప్రాంతానికి సమీపంలోని రెడ్డిపల్లె, పందిర్లపల్లె, అప్పనపల్లె, అహోబిలం, చాగలమర్రి, ఆలమూరు, ఆళ్లగడ్డ, పడకండ్ల గ్రామాల్లో ర్యాలీ చేపట్టి ప్రజలకి అవగాహన కల్పించామన్నారు. వివిధ పాఠశాలల లోని విద్యార్థులకి వ్యాస రచన, వక్తృత్వ, పెయింటింగ్, క్విజ్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. పడకండ్ల గ్రామం నుంచి గిరిజన సంక్షేమ పాఠశాల ఫణీంద్ర నాయక్ పెయింటింగ్‌లో, నంద కుమార్ వ్యాస రచన, కస్తూర్బ గాంధీ బాలికల పాఠశాల చాగలమర్రి నుంచి నాగవేణి విజేతలుగా నిలిచారని చెప్పారు. వన్యప్రాణి సంరక్షణ విభాగంలో సవరం శ్రీను (చౌసింగ బేస్ క్యాంపు వాచర్), శీలం రాముడు (సాంబార్ బేస్ క్యాంపు వాచర్)లు ఎంపికయ్యారని తెలిపారు. కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, బీట్ ఆఫీసర్ సురేంద్ర గౌడ్, కూప్ మేస్త్రీలు నరసింహ, కిట్టు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. **శ్రీశైలం ప్రాజెక్టు :** సుండిపెంటలో అటవీశాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్ ఆత్మకూరు వారి ఉత్తర్వుల మేరకు అంతర్జాతీయ పులుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా శ్రీశైలం స్థానిక గిరిజన ప్రతిభా పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం విద్యార్థులతో కలిసి బస్టాండ్ వరకు ర్యాలీని నిర్వహించారు. చిత్రలేఖనం పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ బయోడైవర్సిటీ అధికారి ధన్‌రాజ్, ఫారెస్ట్ రేంజ్ అధికారి వి.నరసింహులు, ఎఫ్ఆర్ఓ మదన్మోహన్, ఓబులేసు,హైటెక్స్ వైల్డ్ లైఫ్ ఎన్జీవో శంకర్, ఎఫ్‌బిఒ సలాం అల్లా, ఎస్.భీమ్ నాయక్, ఆర్.బాలాజీ, జెఎంఆర్ ఠాగూర్, శ్రీశైలం రేంజ్ సిబ్బంది, ప్రొటెక్షన్ వాచర్స్ పాల్గొన్నారు.


రుద్రవరం : మొక్కలు నాటుతున్న రేంజ్ అధికారి


శ్రీశైలంప్రాజెక్టు : మొక్కలు నాటుతున్న దృశ్యం

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రపంచ పులుల దినోత్సవ సందర్భంగా అటవీ శాఖ వారు ఈ నెల 26, 27 తేదీలలో ఆళ్లగడ్డ మండలంలోని వివిధ పాఠశాలలలో వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం నంద్యాల జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో నంద్యాల జిల్లా అటవీ డివిజన్ స్థాయిలో ఆళ్లగడ్డ(పడకండ్ల) పట్టణంలోని గిరిజన సంక్షేమ వసతి గృహం పాఠశాల నుండి 9వ తరగతి ఫనింద్ర నాయక్, చిత్రలేఖన నుంచి పదవ తరగతి నందకుమార్‌లు ప్రశంసా పత్రం, మెమెంటో అందుకున్నారు.


బహుమతులు పొందిన విద్యార్థులతో ఫారెస్ట్ అధికారులు


మొక్కలు నాటుతున్న బ్రహ్మానంద ఆచారి

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

ప్రజాశక్తి - బనగానపల్లె

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని శ్రీ జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జెఎస్ఎస్ బ్రహ్మానంద చారి పేర్కొన్నారు. శనివారం మండలంలోని పలుకూరు గ్రామంలో ఆంజనేయ స్వామి భక్తమండలి సహకారంతో ఆంజనేయ స్వామి దేవస్థానంలో మొక్కలు నాటారు. అనంతరం చెట్ల విశిష్టతపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి పచ్చదనం, ఆరోగ్యానికి పరిశుభ్రత ఎంతో అవసరమన్నారు. మానవుని మునగడకు చెట్లు ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా 10 మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో దేవస్థానం పూజారి శ్రీనివాసులు, తెలుగు భాషా సంఘం అధ్యక్షుడు రాజు, బాల హనుమంతు, సింగర్ మధుశేఖర్, సుబ్రహ్మణ్యం, భాస్కర్ ,ఆంజనేయ స్వామి భక్త బందం పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి : ఎఒ

ప్రజాశక్తి-బండి ఆత్మకూర్

మండలంలోని రైతులు సాగుచేసిన పంటలకు సస్యరక్షణ చర్యలను తీసుకొని తమ పంటలను కాపాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి స్వాతి తెలిపారు. మండలంలో 1300 ఎకరాలు వరి, సోయాబీన్స్ 250 ఎకరాలు, మొక్కజొన్న 250, మినుము పెసర పది ఎకరాలు సాగు చేశారన్నారు. ధిక వర్షాలు కురవడంతో పంటలకు తెగుళ్ల ఆశించే అవకాశం ఉందని వాటి నివారణ కోసం రైతులు వరి, మొక్కజొన్న సోయాబీన్స్ రైతులు ఎకరానికి 25 కిలోల యూరియా గానీ 1910 గ్రాముల ఎరువు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. తెగుళ్ల సోకే ప్రమాదం ఉండడంతో రైతన్నలు 20 కేజీల పొటాషియం కానీ 10 గ్రాముల పొటాషియం నైట్రేట్ ఒక లీటర్లు కలిపి తమ పంటలపై పిచ్చికారీ చేసుకోవాలన్నారు.

వైసిపి వార్డు ఇన్‌ఛార్జికి మాతృవియోగం

- నివాళ్లులర్పించిన చైర్మన్

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరులోని సుబ్బారావు పేటలో నివాసం ఉంటున్న 10వ వార్డు వైసిపి ఇంచార్జ్ చింత శ్రీనివాసులు మాతృమూర్తి చింత దేవమ్మ శుక్రవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ దాసి రెడ్డి సుధాకర్ రెడ్డి శనివారం ఆమె నివాసానికి చేరుకొని నివాళులర్పించారు. కార్యక్రమంలో శాప్ కో-ఆర్డినేటర్ స్వామిదాసు రవికుమార్, శ్రీ నంది జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ బద్దుల శ్రీకాంత్, కో ఆప్షన్ సభ్యులు కేశవరెడ్డి శ్రీనివాస రెడ్డి , కౌన్సిలర్లు పాల్గొన్నారు.


నివాళ్లులర్పిస్తున్న చైర్మన్

ఎస్‌సి వర్గీకరణే ధ్యేయం

- మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు రామతీర్థం నాగశేషులు

ప్రజాశక్తి - నందికొట్కూరు

ఎస్సీ రిజర్వేషన్లలో మాదిగ కులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఎస్సీ వర్గీకరణే ధ్యేయంగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమ పోరాటం జరుగుతుందని మాదిగ ఉద్యోగ సమైక్య జిల్లా అధ్యక్షుడు రామతీర్థం నాగశేషులు మాదిగ తెలిపారు. శనివారం పట్టణంలోని విజయవాణి హైస్కూల్‌లో మాదిగ ఉద్యోగుల సమైక్య తాలూకా నాయకులు ఈశ్వర్ మాదిగ, గాంధీ, శరమంద మాదిగల అధ్యక్షతన మాదిగల మరో విశ్వరూప మహాసభ, చలో హైదరాబాద్ కార్యక్రమం సమయత సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ నాయకులు బుచ్చర్ల నరసింహులు మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ నంద్యాల ఇంచార్జ్ సుభాష్ చంద్ర మాదిగ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

- జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

ప్రజాశక్తి- కొలిమిగుండ్ల

పార్టీలకతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి శనివారం అన్నారు. కొలిమిగుండ్లలో ఆయన కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. పాపిరెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా సచివాలయ, ఆర్‌బికేలు ఏర్పాటు చేయడం, వాలంటరీల వ్యవస్థను తీసుకురావడం వల్ల దేశంలోని ఇతర రాష్ట్రాలన్నీ ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నాయన్నారు. సంక్షేమ పథకాలు అందని వారిని ప్రభుత్వ పథకాలు అందించాలని ఉద్దేశంతో అధికారులే ప్రజలకు వద్దకు వచ్చి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు నిర్వహించే జగనన్న సురక్ష పథకం ఎంతోమంది సద్వినియోగం చేసుకున్నారన్నారు. జగనన్న సురక్ష పథకాన్ని విజయవంతం చేసిన అధికారులకు సచివాల సిబ్బందికి వాలంటరీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు జగన్ ఆశీర్వదించేకి సిద్ధంగా ఉండారన్నారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి, వైసిపి ప్రచార అధ్యక్షులు పేరం సత్యనారాయణరెడ్డి, జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు లాయర్ మహేశ్వర్ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ మొలక రాజారెడ్డి, వైసిపి మండల ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి


మాట్లాడుతున్న రామకృష్ణా రెడ్డి

నూతన విద్యా విధానంపై సదస్సు

ప్రజాశక్తి - నంద్యాల

స్థానిక శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో డిగ్రీ నాలుగు సంవత్సరాల నూతన విద్యా విధానం అంశంపై శనివారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు కళాశాల చైర్మన్ డాక్టర్ జి రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ కె.సురేష్ ఎపిలో ఏపిఎస్‌సిహెచ్ఈ వారు ప్రవేశపెట్టిన ఆనర్స్ డిగ్రీ నాలుగు సంవత్సరాల కోర్సు గురించి క్షుణ్ణంగా వివరించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ జి రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, చరిత్రకు మారిన విద్యా విధానంలో ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. ఆర్యభట్ట, చరకుడు, శివాజీ వారి జీవిత చరిత్రలు ఆచరణ యోగ్యమైనవని అన్నారు. క్రీస్తు శకము ఆరో శతాబ్దంలోనే నలంద, తక్షశిల వంటి విశ్వవిద్యాలయాలలో విదేశీయులు కూడా సంస్కృతం, వ్యాకరణము, నీతి శాస్త్రం, చరిత్ర వంటి అంశాలు చదివారని చెప్పారు. కొన్ని వేల మంది విద్యార్థులు ఇక్కడ మన గ్రంథాలను మన సంస్కృత భాషను అధ్యయనం చేశారని, ఖగోళ శాస్త్రాన్ని క్షుణ్ణంగా చదివారని తెలిపారు. పాశ్చాత్యులు మన దేశానికి రాకపూర్వమే మన దేశంలో గొప్ప గురుకుల విద్యా విధానం, క్రమశిక్షణతో కూడిన విద్య అమలులో ఉండేదన్నారు. అయితే నేడు అవన్నీ మరుగున పడిపోయాయని చెప్పారు. నూతన విద్యా విధానం వలన వాటిని తిరిగి విద్యార్థులు చదవడం వలన నిజమైన చరిత్ర చదివిన వారు అవుతారని అన్నారు. యువతలో నైపుణ్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. పెరుగుతున్న సైన్స్ సాంకేతిక పరిజ్ఞానం కూడా మారిన విద్యా విధానంలో ఉంటుందని వివరించారు. విద్యార్థులకు అవగాహన కలిగించే ముందు అధ్యాపకులు క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని ఈ వర్క్ షాప్‌ను నిర్వహించామని తెలిపారు. అనంతరం జువాలజీ అధ్యాపకులు డాక్టర్ సురేష్‌ను కళాశాల చైర్మన్ అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య, పీజీ, డిగ్రీ అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన 'మొహర్రం'

(5వ పేజీ తరువాయి..) ఆధ్వర్యంలో ఎస్సైలు రామిరెడ్డి ,వీరాంజనేయులు, నందివర్గం ఎస్సై రామాంజనేయ రెడ్డిలు పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు. **చాగలమర్రి :** చాగలమరిలోని చిన్న మఖానం కాలనీలో వెలసిన లాల్ స్వామికి టిడిపి నియోజకవర్గ యువ నాయకులుభూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ప్రత్యేక ఫాతేహాలు చేశారు. కమిటీ సభ్యులు ఖాదర్ బాషా వసీం అక్రమ్‌లు భూమా విఖ్యాత్ రెడ్డి, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అన్సర్ బాషాలకు పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి నంద్యాల పార్లమెంటు మైనార్టీ నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి, బిసి సెల్ ఫోక్ పర్సన్ సల్లా నాగరాజు, కొలిమి మాబు షరీఫ్, ముల్లా ఆలంసా గారి మౌలాలి తదితరులు పాల్గొన్నారు. అలాగే చాగలమర్రిలో ప్రధాన పీరు లాల్ స్వామికి రెడ్డిగారు ప్రత్యేక ఫాతిహాలు నిర్వహించిన అనంతరం ఖతీబులు ఎత్తుకొని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. **బేతంచెర్ల, సంజామల, పాణ్యం, ఆళ్లగడ్డ, మహానంది, కొత్తపల్లి, గడివేముల, కొలిమిగుండ్ల తదితర** పట్టణాలు, ఆయా మండలాల్లోని అన్ని గ్రామాల్లో మొహర్రం వేడుకలు ఘనంగా ముగిశాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐలు బందోబస్తు ఏర్పాటు చేశారు. **అవుకు** మండలం ఉప్పలపాడు గ్రామంలో జరిగిన పీర్ల గ్రామోత్సవంలో వైసిపి నాయకులు చల్లా విగ్నేశ్వర్ రెడ్డి పాల్గొని ఫాతిహాలను సమర్పించారు. **ఆత్మకూరులోని** పెద్ద మసీదు ముత్తవలి జంగ్లీసాగారి మిద్దె అబ్దుల్ మజీద్ ఆధ్వర్యంలో నల్లమల అడవి ప్రాంతంలోని చెంచు గిరిజనులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మసీదు పెద్దలు ఆత్మకూరు నుండి లారీలను బైర్లూటి గూడెం, నాగలూటిగూడెం, ఎస్ఎన్ తాండ తదితర గిరిజన ప్రాంతాలకు పంపించి ఆత్మకూరుకు పిలుచుకుని వచ్చి వారికి భోజనాలు వడ్డించి మళ్లీ వారి ప్రాంతాల్లో వదిలిపెట్టారు.


బనగానపల్లెలో మాతం నిర్వహిస్తున్న షియా ముస్లింలు


ఆళ్లగడ్డలో ఊరేగింపుగా వెళ్తున్న పీర్లు


చాగలమర్రిలో లాల్‌స్వామికి ప్రత్యేక ఫాతిహాలు చేస్తున్న భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి


ఆత్మకూరులో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న ముస్లిం పెద్దలు


బనగానపల్లెలో మాతం నిర్వహిస్తున్న షియా ముస్లింలు


కొత్తపల్లిలో..


అవుకులో..


చాగలమర్రిలో


కొలిమిగుండ్లలో..


మహానందిలో..


పాణ్యంలో..


గడివేములలో..

మహారాజ శ్రీ ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.పి.నెం.10/2023

యం.శివకుమార్ ... అర్జీదారు
-వర్సెస్-
ఆర్.మల్లికార్జున వగైరా ... రెస్పాండెంట్లు

జనరల్ నోటీసు

నంద్యాల జిల్లా, వెలుగోడు మండలం,గుంతకందాల గ్రామ ప్రజలకు తెలియజేయడమేమనగా పై నెంబరులో ఐ.పిలో అర్జీదారు అయిన యం.శివకుమార్ తండ్రి లేటు యం.రామసుబ్బయ్య డ్రైవరు ఇంటి.నెం.1-94, గుంతకందాల గ్రామం, వెలుగోడు మండలం,నంద్యాల జిల్లా అను నతడు తనను దావాలాదారుగా తీర్మానం చేయమని కోరుతూ పై కోర్టులో ఐ.పి అర్జీ దాఖలు చేసినది. ఇందుపైన ఎవ్వరికైనా ఏమైన అక్షేపణలు వున్న యెడల 21-8-2022వ తేది పగలు 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీపరోక్షమున పై అర్జీని విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 21-8-2022

పి.వి.యస్.రామప్రసాద్
ఆర్.మంజులాదేవి,
అర్జీదారు తరుపు అడ్వకేట్లు, ఆత్మకూరు.